## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వారా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:67 | మంగళవారం, సెప్టెంబర్ 30,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# అంతర్యామి..!!

# అంతులేదా స్వామి..?



**చింతా మధురవాణి కేసుల్లో మిస్టరీలు అంతుచిక్కనవి ఎన్నో..!! ఎంతోమంది హస్తాలు ..!!మరిన్ని వెలుగులోకి వస్తున్న దోపిడీలు..!!**

చట్టంలోని.. "బిఎన్ఎస్ సెక్షన్స్".. అందరికీ ఒకటేనా..! లేక ఢిల్లీ నుంచి లాయర్ వచ్చినందుకు, మధుర వాణి కి మాత్రం వేరేగా చట్టాలను తయారు చేస్తారా..??

కేసు విషయమై పోలీస్ స్టేషన్లో మధురవాణి ఫ్యామిలీని తీసుకొస్తే..! ఐదు మంది లోకల్ లాయర్లు, ఢిల్లీ నుండి మరొక లాయర్ రావడం ఏంటి..!!

రైల్వే కోడూరు నుండి కొంతమంది (బినామీలు) మధురవాణి అనుచరులు, ఆయిల్ కంపెనీ ల నుండి దొంగ వే బిల్లులు సృష్టించిన వ్యక్తులు..!! ఆమె చేసిన మోసపూరిత పనులకు పెద్దమనుషులై మధ్యస్తాలు చేస్తున్న గవర్నమెంట్ టీచర్..!!

అనంతపూర్ పోలీస్ స్టేషన్లో మధురవాణి ఫ్యామిలీని అరెస్టు చేశారు అని తెలిసిన వెంటనే.. హుటా హుటీనా కొంతమంది వ్యక్తులతో లాయర్లను తీసుకుని వెళ్లిన ఆంధ్రప్రదేశ్ టీచర్ల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి..!!



**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 29 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట పంచాయితీ సంజీవపురం గ్రామానికి చెందిన చింతా రామ సుబ్బారెడ్డి, భార్య చింతామదురు వాణి, వీరి కుమారుడు చింత పూర్నేష్, మరియు కూతురు చింత మైథిలి, చింతామదురు వాణి తమ్ముడు ఉల్లగడ్డ పోడు కాపల్లికి చెందిన పొట్టి పాటి పవన్, వీరు తల్లి పొట్టి పాటి వరమ్మ, వీరు 6 మందిని... అనంతపూర్ వ్యక్తి రోజా కు ఒక కోటి 16 లక్షలు మోసం చేసినందుకు వీరందరి పైన అనంతపూర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగినది. ఆ కేసు విషయమై చింతమధురవాణి కుటుంబాన్ని అరెస్టు చేయడం జరిగిందంటూ అనంతపురంకి చెందిన రోజా చెప్పుకొచ్చారు వీరిని అరెస్టు చేశారని తెలిసిన వెంటనే లోకల్ లాయర్లను ఐదు మందిని మరియు ఢిల్లీ నుండి లాయర్ ను తీసుకురావడం జరిగింది అంటూ చెప్పుకొచ్చారు వీరితోపాటు రైల్వే కోడూరు నుండి రాజకీయ నాయకుడిని (వే బిల్లులు గురించి తెలిసిన వ్యక్తిని) వీరుతోపాటు బినామీ అనుచరులు వీరు కోసం గవర్నమెంట్ టీచర్ అయినటువంటి ఆంధ్రప్రదేశ్ టీచర్ల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కూడా రావడం ఈ చింతామదురువానితో కెసు కోసం పోలీస్ స్టేషన్లో కూడా ఈ గవర్నమెంట్ టీచర్ మద్దిస్తాలు చేయడం జరుగుతుందంటూ అనంతపూర్ కు చెందిన బాధితరాలు రోజా రైల్వే కోడూరు చెందిన రుద్రరాజు బలరాం రాజు భార్య సుజాతమ్మ చెప్పుకొచ్చారు... అనంతపూర్ పోలీస్ స్టేషన్లో పోలీస్ వారు.. మీరు గవర్నమెంట్ టీచర్ అయి ఉండి ఇటువంటి మోసపూరితమైన వ్యక్తులకు మీ తరపున షూరిటీలు ఇవ్వడానికి రావడం ఏంటి అని అడుగుతూ ఉంటే.. వీరు వెకిలి నవ్వులు నవ్వడం జరిగింది అంటూ బాధితురాలు రోజా చెప్పుకొచ్చారు. అంతేకాక చింతా మధురవాణి చేస్తున్నటువంటి అరాచకాల్లో, దోపిడీలు, మధు ఇంపోర్ట్ అండ్ ఎక్స్పోర్ట్ ఫేక్ రిజిస్ట్రేషన్ ను చూపించి.. చాలామంది అమాయకులైనటువంటి వ్యక్తుల దగ్గర కంపెనీ పేరు చెప్పి డబ్బులు తీసుకుని రిటర్న్ అడిగితే డబ్బులు ఇవ్వకుండా మోసపూరిత మాటలు చెబుతూ కాలం వెళ్ళబుచుతూ చేయడం..! ఇవనందుకు బాధితులు పోలీస్ స్టేషన్కు వెళ్తే అక్కడికి కొంతమందిని చోట మోట నాయకులు వేసుకొని ప్రత్యక్షమవుతున్న ఆంధ్రప్రదేశ్ టీచర్ల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి...! ఇటు ఇండియాలోనూ అటు గల్ఫ్ లోనూ చింతా మధురవాణి చేస్తున్న మోసాలలో ఇలాంటి వ్యక్తులు మరియు ఎంతోమంది బినామీ దారులు ఉన్నట్లు తెలుస్తుందని.. వీరందరి పైన ఎంక్వయిరీలు మరియు వీరి ఆస్తులను కూడా త్వరలో సీజ్ చేయడం జరుగుతుందని బాధితురాలు రోజా మరియు రిటైర్డ్ సీనియర్ సిటిజన్స్, ప్రజలు చెప్పుకొచ్చారు , రైల్వే కోడూరు చెందిన రుద్రరాజు బలరామరాజు భార్య సుజాతమ్మ కూడా శ్రీరామ చిట్స్ పైన, కెనరా బ్యాంక్ పైన మరియు మరి కొన్ని బ్యాంకులు పైన.. ఆర్బిఐ కి ఓం బట్స్మన్ యాక్టులో కంప్లైంట్ చేయడం జరిగినది. అంటూ బాధితురాలు రోజా మరియు రుద్రరాజు బలరామరాజు, భార్య సుజాతమ్మ రైల్వే కోడూరు చెందిన ప్రజలు, విద్యావేత్తలు, మధురవాణి వల్ల ఇబ్బంది పడిన కొంతమంది వ్యక్తులు చెప్పుకొచ్చారు..

వచ్చే సంచికలో మరికొన్ని హాట్ న్యూస్ ల తో మీ ముందుకు వస్తున్న.. "జన సముద్రం న్యూస్".. అంతవరకు వేచి చూద్దాం...




## ఆయనే బ్యాటింగ్ చేసినట్లు అనిపించింది: సూర్యకుమార్



2 లో

## మదుపర్ల అప్రమత్తత.. ఏడోరోజూ నష్టాల్లో సూచీలు



2 లో

## 500 సినిమాల పైరసీ..

**బిహార్‌లోని ఇంటికి 22 సీసీ కెమెరాలు: సీపీ సీవీ ఆనంద్**



దేశంలోనే అతిపెద్ద సినిమా పైరసీ ముఠాను తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు

2 లో

## 42 శాతం రిజర్వేషన్ల

### అమలుకు అందరూ సహకరించాలి: పొన్నం ప్రభాకర్



- హామీ: రిజర్వేషన్ల అమలు వల్ల ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు.
- రిజర్వేషన్ల పరిమితిపై వివరణ: 50 శాతం రిజర్వేషన్ల పరిమితి గురించి కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, అయితే అందులో మార్పులు చేసుకునేందుకు రాజ్యాంగం అవకాశం కల్పించిందని తెలిపారు.
- ప్రభుత్వ చర్యలు: న్యాయపరంగా, చట్టపరంగా 42 శాతం

మిగతాది 2లో

# 500 సినిమాల పైరసీ..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: దేశంలోనే అతిపెద్ద సినిమా పైరసీ ముఠాను తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు). ముఠాకు చెందిన ఆరుగురిని అరెస్టు చేశారు. తెలుగు సహా పలు భాషల సినిమాలను పైరసీ చేసినట్లు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ ముఠా పైరసీ వల్ల తెలుగు చిత్ర పరిశ్రమకు రూ.3,700 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు. దీనివల్ల నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. “టెలిగ్రామ్ ఛానల్స్, టొరెంట్స్ ద్వారా సినిమాల పైరసీ జరుగుతోంది. కొత్తగా ఎంవో విధానంలోనూ చేస్తున్నారు. థియేటర్‌కు వెళ్లి కెమెరా ద్వారా రికార్డింగ్ చేసి పైరసీకి పాల్పడుతున్నారు. అందరూ విస్తుపోయేలా డిజిటల్ శాటిలైట్‌ను కూడా హ్యాక్ చేసి పైరసీ చేస్తున్నారు. పైరసీ సినిమాలు అప్‌లోడ్ చేసి బెట్టింగ్, గేమింగ్ యాప్ ప్రకటనల ద్వారా ఆదాయం పొందుతున్నారు. ‘సింగిల్’, ‘హిట్’ సినిమాల పైరసీ జరిగినప్పుడు మాకు ఫిర్యాదులు అందాయి. పైరసీ కేసులో జానా కిరణ్‌కుమార్ అనే వ్యక్తి ప్రధాన నిందితుడు. సినిమాకు వెళ్లి కెమెరా ద్వారా రికార్డింగ్ చేసి టెలిగ్రామ్ ఛానల్ ద్వారా మరొకరికి పంపించాడు.
హైఎండ్ కెమెరా ఉన్న సెల్‌ఫోన్‌తో నిందితులు సినిమాను రికార్డింగ్ చేస్తారు. సెల్‌ఫోన్లను జేబులో గానీ, పాప్‌కార్న్ డబ్బాలో గానీ పెడతారు. కిరణ్ ముఠా ప్రత్యేకమైన యాప్ ద్వారా సినిమాలను పైరసీ చేసింది. రికార్డింగ్ చేస్తున్నప్పుడు సెల్‌ఫోన్ స్క్రీన్‌లైట్ కూడా ఆఫ్‌లో ఉంటుంది. దీంతో ఎవరికీ అనుమానం రాదు. ఇతర భాషల చిత్రాలను రికార్డింగ్ చేసేందుకు ఏజెంట్లు కూడా ఉన్నారు. సినిమా పైరసీలకు నెదర్లాండ్స్‌కు చెందిన ఐపీ అడ్రస్ వాడుతున్నారు. ఈ ముఠాను పట్టుకునేందుకు అత్యాధునిక టెక్నాలజీని వినియోగించాం. పోలీసులు ఎప్పటికీ పట్టుకోలేని టెక్నాలజీ వాడుతున్నామని నిందితులు పేర్కొన్నారు. మేం కేసును ఛేదించిన విధానం తెలిసి షాక్ అయినట్లు నిందితుడు చెప్పాడు. అతడికి బెట్టింగ్ యాప్‌ల నుంచి నెలకు సుమారు రూ.9 లక్షల వరకు చెల్లింపులు జరిగాయి.

**డిజిటల్ మీడియా సర్వర్స్ మొత్తం హ్యాక్ చేసే నైపుణ్యం**

క్రిప్టో కరెన్సీ పేమెంట్స్ ద్వారా మాకు కొంత క్లూ దొరికింది. మరో ప్రధాన నిందితుడు పట్నాకు చెందిన అశ్వనీకుమార్ హ్యాకింగ్‌లో నిపుణుడు. డిజిటల్ మీడియా సర్వర్స్ మొత్తం హ్యాక్ చేసే నైపుణ్యం అతడికి ఉంది. కొన్ని సందర్భాల్లో గవర్నమెంటు వెబ్‌సైట్లను కూడా హ్యాక్ చేశాడు. ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్‌ను కూడా హ్యాక్ చేశాడు. ప్రభుత్వ వెబ్‌సైట్లు హ్యాక్ చేసి ఉద్యోగులు, జీతాల వివరాలు పొందగలిగాడు. బిహార్‌లో ఉన్న అతని ఇంటికి మా టీమ్ వెళ్లింది. అతని ఇంటికి 22 సీసీటీవీ కెమెరాలు పెట్టుకున్నాడు. పట్నాలో కూర్చుని పలు కంపెనీల సైట్లను హ్యాక్ చేశాడు. నిందితుల వల్ల పలు కంపెనీలు వాళ్ల ఉద్యోగులను అనుమానించే పరిస్థితి వచ్చింది. సినిమాల పైరసీని ప్రధానంగా ప్రోత్సహిస్తున్నది.. బెట్టింగ్, గేమింగ్ యాప్ నిర్వాహకులు. పైరసీ సైట్లలోని లింక్‌లను క్లిక్ చేస్తే యూజర్ వివరాలన్నీ పైరసీ ముఠాకు వెళ్తాయి. డిజిటల్ మీడియా హౌస్‌లు జాగ్రత్తగా ఉండాలి. సినిమా ఫుటేజీని భద్రపరచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలి. సర్వర్‌కు ఒక ప్రొటెక్షన్ చేస్తే.. మరో మార్గంలో వస్తారు. ఎక్కువ సినిమాల పైరసీ కిరణ్, అశ్వనీకుమార్ ముఠా వల్లే జరిగింది.

**పైరసీ ద్వారా లక్ష డాలర్ల వరకు ఆర్జన**

నిందితులు ఈసీ వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసి ఎన్నికల జాబితాను మాత్రమే చూశారు. పైరసీ ద్వారా నిందితులు లక్ష డాలర్ల వరకు సంపాదించారు. ఈటీవీ విన్ కంటెంట్‌ను హర్షవర్ధన్ అనే వ్యక్తి పైరసీ చేశాడు. అతడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. సినిమాలను పైరసీ చేయడంలో సమాజ సేవ ఏమీలేదు. పైరసీలు చేసి బెట్టింగ్ యాప్‌ల ద్వారా డబ్బు సంపాదించారు. సిరిల్ అనే వ్యక్తి నెదర్లాండ్, ప్యారిస్ ఐపీ అడ్రస్‌లు పెట్టి సినిమాలు పైరసీ చేసి అప్లోడ్ చేస్తున్నాడు. ఇతనికి బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు నెలకు రూ.9లక్షలు ఇస్తున్నారు. ఇప్పటి వరకు 500 సినిమాలు పైరసీ చేసినట్లు గుర్తించాం” అని సీవీ ఆనంద్ తెలిపారు.

## మదుపర్ల అప్రమత్తత..
## ఏడోరోజూ నష్టాల్లో సూచీలు

మొదటిపేజీ తరువాయి

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. వరుసగా ఏడో రోజూ నష్టాలు చవిచూశాయి. ఉదయం లాభాల్లో మొదలైన సూచీ.. రోజంతా లాభనష్టాల మధ్య కదలాడింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరపతి విధాన సమీక్షా సమావేశం సోమవారం ప్రారంభమైన వేళ మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడంతో సూచీలు స్వల్ప నష్టాలతో మగిశాయి.ఉదయం సెన్సెక్స్ 80,588.77 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,426.46) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,248.84 - 80,851.38 మధ్య చలించింది. చివరికి 61.52 పాయింట్ల నష్టంతో 80,364.94 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 19.80 పాయింట్ల నష్టంతో 24,634.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.76గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మారుతీ సుజుకీ, యాక్సిస్ బ్యాంక్, ఎల్అండ్‌టీ, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. టైటాన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎటెర్నల్, ట్రెంట్, బీఈఎల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 69.01 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3810 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఆయనే బ్యాటింగ్ చేసినట్లు అనిపించింది: సూర్యకుమార్


మొదటిపేజీ తరువాయి

ఆసియా కప్ ఫైనల్ లో పాకిస్థాన్‌ను భారత్ మట్టికరిపించడంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ (ట్విటర్) వేదికగా స్పందించిన సంగతి తెలిసిందే. “మైదానంలోనూ ‘ఆపరేషన్ సిందూర్’. ఎక్కడైనా ఫలితం ఒక్కటే. ఇండియా గెలిచింది. భారత క్రికెటర్లకు అభినందనలు” అని మోదీ పోస్టు పెట్టారు. దీనిపై టీమ్‌ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సోమవారం స్పందించాడు. స్వయంగా దేశ ప్రధానియే ముందు వరుసలో ఉండి ప్లేయర్లకు మద్దతు తెలపడం ఎంతో సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నాడు.
టీమ్‌ఇండియాకు హారిస్ రవూఫ్ ‘రన్ మెషీన్’!.. పాక్ పేసర్‌పై వసీమ్ అక్రమ్ విమర్శలు
‘దేశ నాయకుడు స్వయంగా ముందు వరుసలో ఉండి బ్యాటింగ్ చేసినప్పుడు చాలా బాగుంటుంది. ఆయన బ్యాటింగ్‌కు వచ్చి పరుగులు చేసినట్లు అనిపించింది. ఇది చూడటానికి చాలా బాగుంది. సార్ ముందు నిలబడి ఉన్నప్పుడు కచ్చితంగా ఆటగాళ్లు స్వేచ్ఛగా ఆడతారు. ముఖ్యమైన విషయం ఏంటంటే మేం (భారత జట్టు) స్వదేశానికి వెళ్లినప్పుడు దేశం మొత్తం సంబరాలు చేసుకుంటుంది. ఆ అనుభూతి చాలా బాగుంటుంది. దాంతో మేం మరింత ప్రేరణ పొందుతాం’ అని సూర్యకుమార్ ఓ న్యూస్ ఏజెన్సీతో అన్నాడు.
పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌కు ‘ఆపరేషన్ సిందూర్’తో గుణపాఠం చెప్పింది. పాక్‌లోని ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసుకుని క్షిపణుల వర్షం కురిపించింది. అనంతరం భారత్‌పై పాక్ దాడులు చేయడంతో తిప్పికొట్టింది. ‘ఆపరేషన్ సిందూర్’ తర్వాత పాకిస్థాన్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల్లో భారత్ విజయం సాధించడంతో క్రికెట్ అభిమానులు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ప్రతి ఒక్కరూ భారత క్రికెటర్లపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు

**షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం**
**అక్టోబర్ 23 ,27 తేదీల్లో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు**
**అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో సర్పంచ్ ఎన్నికలు**

జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 29:(కోహెడ ప్రసాదరావు)
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రంలోని31 జిల్లాలో 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహణ ఎన్నికల సంఘం షెడ్యూల్డ్ ప్రకటనను సోమవారం జారీ చేసింది. 5749 ఎంపీటీసీ, 565 జడ్పిటిసి, 12733 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.
మొదట ఎంపీటీసీ జెడ్పిటిసిఎన్నికలు జరగనున్నాయి.
రెండు విడతల్లో ఎన్నికలు జరుగుతాయి.అక్టోబర్ 9వ తేదీనా ఎన్నికల నోటిఫికేషన్ వెలబడనున్నదని అధికారులు తెలిపారు.
అక్టోబర్ 23,27 తేదీల్లో ఎంపీటీసీ జెడ్పిటిసిల ఎన్నికలు జరుగుతాయి.నవంబర్ 11ఎంపీటీసీ, జెడ్పిటిసిఎన్నికల ఫలితాలు వెలుపడతాయి.
మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి.
సర్పంచ్ ఎన్నికలు అక్టోబర్ 31,నవంబర్ 4,8 తేదీల్లో,అదే రోజుల్లో పలితాలు వెలబడనున్నాయి.
సోమవారం నుండే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని అధికారులు తెలిపారు.




## ఎన్నికలు ఏవైనా ఎదుర్కొనేందుకు మేం సిద్ధం: కేటీఆర్



**‘బాకీ కార్డులు’ వ్యూహం: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలు మర్చిపోయారని ఆ పార్టీ అనుకుంటుంది, కాబట్టి వారి గ్యారంటీ కార్డులను గుర్తుచేసేందుకు BRS ‘బాకీ కార్డులను’ తీసుకువచ్చిందని తెలిపారు.**

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎన్నికలు ఏవైనా తమ పార్టీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటుందని చెప్పారు. గల్లీ నుంచి దిల్లీ వరకు ఏ ఎన్నికైనా తమకు అనుకూలమే అని చెప్పారు. “కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు మర్చిపోయారని అనుకుంటోంది. వారి గ్యారంటీ కార్డులను గుర్తుచేసేందుకు.. మేము ‘బాకీ కార్డులను’ తీసుకువచ్చాం. వీటిద్వారా ఆ పార్టీ బాకీలను ఇంటింటికీ చేర్చడానికి ఉద్యమించాం. ‘బాకీ కార్డులు’ ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం. కేసీఆర్‌ను తిరిగి తెచ్చుకోవాలనే ఆలోచన ప్రజల్లో కనిపిస్తోంది. ఉన్న హైదరాబాద్ నగరాన్ని ఉద్ధరించే పరిస్థితి లేదు.. కానీ కొత్త నగరాన్ని కడతామని పోజులు కొడుతున్నారు. మున్సిపల్ శాఖ విషయంలో సీఎం రేవంత్ పూర్తిగా విఫలమయ్యారు” అని కేటీఆర్ విమర్శించారు.

## తెలంగాణలో మోగిన స్థానిక ఎన్నికల నగారా..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక ఎన్నికల కు నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) రాణికుముదిని వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు.
ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. (%ువశ్రీఖఅస్త్రుఖు రాశీఝశ్రీ దీశీుఎ జుశ్రీవష్ఱశీఅం రాఎష్త్రవసబశ్రీవ%) రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు.

**ముఖ్యమైన తేదీలివే..**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15
ఎన్నికల తేదీ- అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11
ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 19
ఎన్నికల తేదీ- అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11
గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు- అక్టోబర్ 31
గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 4
గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 8



## ఉదయమే జనం వచ్చినా..



చెన్నై: కరూర్‌లో టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రచారసభలో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు . విజయ్ ఉద్దేశపూర్వక రాజకీయ బలప్రదర్శన వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం..
“విజయ్ ర్యాలీ శనివారం ఉదయం 9 గంటలకే ప్రారంభం కావాల్సి ఉంది. 11 గంటలకు భారీ ఎత్తున జనం తరలివచ్చారు. మధ్యాహ్నం ఆయన అభిమానులను ఉద్దేశించి మాట్లాడాల్సి ఉంది. కానీ ఆయన సాయంత్రం ఏడు గంటలకు వచ్చారు. భారీ జనసందోహాన్ని చూపించేందుకే ఉద్దేశపూర్వకంగా ఆయన ఆలస్యంగా వచ్చారు. దానివల్ల ప్రజలు అలా ఎండలో నిల్చొని అలసిపోయారు. విజయ్ వస్తోన్న బస్ షెడ్యూల్‌కు భిన్నంగా పలుచోట్ల ఆగింది. వాటికి ఎలాంటి అనుమతి లేదు. అది అలా ఆగడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.
అక్కడ గుమిగూడిన వారికి ఆహారం, మంచినీళ్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో లేవంటూ వచ్చిన హెచ్చరికలను నటుడితో పాటు సీనియర్ నాయకుడు ఎన్ ఆనంద్ విస్మరించారు. ఇక ఏడు గంటలకు విజయ్ వచ్చే సరికి ఆ జనసమూహాన్ని నిర్వహించడం కష్టమైపోయింది. అది తొక్కిసలాటకు దారితీసింది” అని ఎఫ్ఐఆర్‌లో పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జిల్లా సెక్రటరీ మథియాళన్, స్టేట్ జనరల్ సెక్రటరీ ఆనంద్, స్టేట్ జాయిట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ తొక్కిసలాటకు సంబంధించి సోషల్ మీడియాలో షేర్ అయిన వీడియోలను పోలీసులు పరిశీలిస్తున్నారని సమాచారం. తప్పుడు సమాచారవ్యాప్తి వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు

## 42 శాతం రిజర్వేషన్ల అమలుకు అందరూ సహకరించాలి: పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు అందరూ సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల వల్ల ఎవరికీ అన్యాయం జరగదని పేర్కొన్నారు. “ 50 శాతం రిజర్వేషన్ల పరిమితి ఉందని కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. దానిలో మార్పులు చేసుకునేందుకు రాజ్యాంగం అవకాశం కల్పించింది. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు న్యాయపరంగా, చట్టపరంగా ముందుకెళ్తున్నాం. అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీలు కూడా రిజర్వేషన్లకు మద్దతిచ్చాయి. మళ్లీ మాట మార్చకుండా ప్రభుత్వానికి సహకరించాలి. అందరి మద్దతుతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇదే విషయాన్ని న్యాయస్థానంలోనూ ప్రస్తావిస్తాం” అని పొన్నం తెలిపారు.

# పోతిరెడ్డి పేట రోడ్ కు ఉన్న బావిని వెంటనే పూడ్చివేయాలి

**జనసముద్రం న్యూస్ ,హుజురాబాద్ సెప్టెంబర్ 29**

హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామంలో పోచమ్మ వాడ వీధిలో మాచినపెల్లి కి వెళ్లే రోడ్డుకు ఆనుకొని ఉన్న వ్యవసాయ బావి ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా సోమవారం రోజు బావికి ఆనుకొని ఉన్న రోడ్డు సగం వరకు కూలిపోయినందున ప్రమాదకరంగా ఉందని సంబంధిత పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ ప్రకాష్ రావు హుజురాబాద్ కి సమాచారం అందించగా వారు స్పందించి వెంటనే స్పాట్ దగ్గరకు వచ్చి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా



గ్రామాభివృద్ధి కమిటీ పోతిరెడ్డి పేట ఆధ్వర్యంలో చందుపట్ల జనార్ధన్, దేవునూరి కిరణ్, కంకణాల పర్శురాములు,దేవునూరి రవీందర్, మాజీ ఎంపీటీసీ నరకుడు సామెల్ నందిపేట పరమేశ్వర్ ,కాళేశ్వరం సాల్మోన్ ,దేవునూరి బాబు,వెన్నం పెల్లి నాగరాజు,మంతెన సురేందర్, మామిడి రమేష్, కలకోట సమ్మయ్య ,ఎల్కపల్లి మనీ,నరకుడు దేవయ్య ఎల్కపల్లి సంజీవ్,ఎల్కపల్లి గవాస్కర్, దేవునూరి బిక్షపతి గాజుల కుమారస్వామి, దేవునూరి చెన్నయ్య, రోడ్డుకు ఆనుకొని ఉన్న ఇట్టి బావిని వెంటనే పూడ్చివేయాలని కోరగా సంబంధిత అధికారి స్పందిస్తూ ఇట్టి సమాచారాన్ని పై అధికారులకు తెలియజేసి బావిని వెంటనే పూడ్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీతో పాటు గ్రామ ప్రజలు అందరు కూడా భావి పూడ్చివేతను తక్షణమే పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ హుజురాబాద్ కి విజ్ఞప్తి చేశారు..

# దేవి నవరాత్రి ఉత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 29**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంరావుపేట్ మండలం కొత్తపల్లి గ్రామంలోని వివిధ మండపాలలో కొలువుతీరిన అమ్మవారి ని దర్శించుకుని తీర్థ ప్రసాదులు స్వీకరించిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తదనంతరం వివిధ సంఘాల యూత్ సభ్యులు చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడె రమేష్ మరియు ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్ మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ బిజెపి యువ నాయకులు అక్కపల్లి నవీన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు మల్లేశం మరియు విగ్నేష్ బిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్ మరియు సందేవేని రాజు రాజేందర్ రెడ్డి గణేష్ రెడ్డి మరియు అనిల్ రెడ్డి శ్రవణ్ యాదవ్ భాస్కర్ రెడ్డి మధు యాదవ్ హనుమాన్లు మరియు కార్యకర్తలు వివిధ సంఘాల యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# 108 కోట్లతో బస్ స్టేషన్ల ఆధునీకరణ

- మంత్రి పొన్నం ప్రభాకర్

**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 29: (కోహెడ ప్రసాదరావు)**

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం కోసం తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకొందని,ఆర్టీసీ కొత్త డిపో నిర్మాణం, బస్ స్టేషన్ అప్‌గ్రేడేషన్, పునరుద్ధరణ, బస్ స్టేషన్ల ఆధునీకరణ కోసం 108.02 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు లభించినట్లు రాష్ట్ర రవాణా శాఖ, బలహీనవర్గాల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం రాత్రి ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలోని 30 బస్ డిపోలు బస్ స్టేషన్ల ఆధునికరణ నిమిత్తం ఈ నిధులు వెచ్చిస్తామని తెలిపారు. ఈ మేరకు పరిపాలనాపరమైన అనుమతులు లభించినట్లు ఆయన పేర్కొన్నారు మద్దుల్ బస్ స్టేషన్,నాగర్ కర్నూల్ బస్ డిపో, మహబూబ్ నగర్ బస్ స్టేషన్, రెగొండ బస్ స్టేషన్,వేములవాడ బస్



స్టేషన్,గంగాధర బస్ స్టేషన్, నిజామాబాద్ బస్ స్టేషన్లన్‌పూర్ బస్ స్టేషన్,పాల్వంచ బస్ స్టేషన్, మునుగోడు బస్ స్టేషన్,చండూర్ బస్ స్టేషన్,చౌటుప్పల్ బస్ స్టేషన్,లీజా బస్ స్టేషన్,వనపర్తి బస్ స్టేషన్,పెబ్బేర్ బస్ స్టేషన్, కొల్లాపూర్ బస్ స్టేషన్,పెంట్లవెల్లి బస్ స్టేషన్, దమ్మపేట బస్ స్టేషన్, మండలపల్లి బస్ స్టేషన్, అశ్వరావుపేట బస్ డిపో,హుస్నాబాద్ బస్ డిపో, కథలాపూర్ బస్ స్టేషన్,గోదావరిఖని బస్ స్టేషన్, గూడూరు బస్ స్టేషన్, మర్రిగూడ బస్ స్టేషన్,నెక్కొండ బస్ స్టేషన్, నర్సంపేట బస్ స్టేషన్,వలిగొండ బస్ స్టేషన్,నర్సంపేట బస్ స్టేషన్ (గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ షాపింగ్ కాంప్లెక్స్),నెక్కొండ బస్ స్టేషన్ (షాపింగ్ కాంప్లెక్స్) వీటి మరమత్తుల మంజూరు దృష్ట్యా, ఆమోదించబడిన పనుల అమలుకు అవసరమైన అన్ని చర్యలను ప్రారంభించి, చేపట్టాలని సివిల్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించడం జరిగిందని తెలిపారు. గత 10 సంవత్సరాలు ఆర్టీసీ నిర్వీర్యం అయి ఇబ్బందుల నుండి మహా లక్ష్మీ పథకం ద్వారా నూతన బస్సుల కొనుగోలు,కొత్త బస్సు డిపోల ఏర్పాటు ,బస్ స్టేషన్ ల అభివృద్ధి ఆధునీకరణ చేయడం ఉద్యోగుల సంక్షేమం పై ఆర్టీసీ దృష్టి సారించిందని ఆయనపేర్కొన్నారు. సంస్థ పరిరక్షణ ,ప్రయాణికుల భద్రత ,ఉద్యోగుల సంక్షేమం మూడు విధానాలతో ఆర్టీసీ మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# సొంత గృహం ప్రతి పేద కుటుంబానికి ఒక అదృష్టం

**మొయినాబాద్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**



సొంత గృహం ప్రతి పేద కుటుంబానికి హక్కు. డబుల్ బెడ్రూం ద్వారా అది సాకారం:- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య" గారు. మొయినాబాద్ మునిసిపాలిటి అజీజ్‌నగర్ సమీపంలో నూతనంగా నిర్మించిన 36 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను ప్రారంభించి, లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేసిన చేవెళ్ళ శాసనసభ్యులు శ్రీ "కాలే యాదయ్య" గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... "ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని, ఆ దిశగా గౌరవ "సీఎం రేవంత్ రెడ్డి" గారి నాయకత్వంలో పేదలకు ఉచితంగా ఇళ్లు అందజేయడం జరుగుతోందన్నారు. ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల, ఆ కలను సాకారం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.29) జనసముద్రం న్యూస్ భువనగిరి: -**

జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం సభ్యుల జనరల్ బాడీ సమావేశం జి.ఎన్.పి ఫంక్షన్ హాల్లో జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ మాసంలో జరగబోయే సర్పంచ్, ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికల్లో ప్రజల



సమస్యల పైన నిరంతరము ఉద్యమాలు నిర్వహిస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇప్పటిదాకా అనాజిపురం గ్రామంలో సిపిఎం సర్పంచ్,ఎంపిటిసి లు గ్రామ అభివృద్ధి కోసం చాలా పెద్ద ఎత్తున కృషి చేశారని, మండలంలో ఆదర్శవంతమైన గ్రామముగా తీర్చిదిద్దారని తెలియజేశారు. ప్రభుత్వం నుండి గ్రామ అభివృద్ధి కోసం అనేక నిధులను తీసుకువచ్చి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, ప్రభుత్వ భవనాలను నిర్మాణం చేయడంలో గ్రామ సమగ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని, మరో మారు గ్రామంలో సిపిఎం సర్పంచ్, ఎంపిటిసి లను రాజకీయాల కతీతంగా ప్రజలందరూ గెలిపించాలని నర్సింహ కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల మాజీ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్,మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం,సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్,గ్రామ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్,ఒకటవ శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేశ్,రెండవ శాఖ కార్యదర్శి కడారి కృష్ణ, పార్టీ సభ్యులు యండి. జహంగీర్, ఎదునూరి జమ్మయ్య, గంగనబోయిన బాలనరసింహ ,ముచ్చపతి బాలయ్య, గంగనబోయిన పాండు, పిట్టల వెంకటేశం, బొల్లెపల్లి స్వామి, తోటకూర మల్లేశం,బొల్లేపల్లి పరమేశ్, మైలారం శివ,బొల్లెపల్లి కిషన్,బొల్లేపల్లి ప్రవీణ్, ఎండి. ముస్తఫా, ఎండి. రఫిక్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజలకు సేవ చేసే అవకాశం నా అదృష్టం"

- ఇటీవల విడుదల చేసిన గ్రూప్ -2 సర్వీస్ పోస్టులలో

**మహబూబాబాద్ ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**



మహబూబాబాద్ పట్టణానికి చెందిన మల్లూరి పద్మ మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ 2 పోస్టుకు ఎంపికయ్యారు . పట్టణం లోని భవాని నగర్ కు చెందిన మల్లూరి వీరభద్రం రిటైర్డ్ సిఐ విజయలక్ష్మిల కూతురు పద్మ. పెళ్లయినప్పటికీ పెళ్లి ఉద్యోగానికి ఆటంకం కాదని ,ఉద్యోగం సంపాదించాలని ఒక దృఢ సంకల్పముతో నాన్న మరియు మామ పొక్కుల సదానందం స్ఫూర్తితో , గ్రూప్-2 పరీక్షలకు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, నిరంతరం శ్రమించి ,ఉద్యోగాన్ని సాధించానని ఆనందాన్ని వెలిబుచ్చారు. నాకు వచ్చిన ఈ అవకాశానికి నిజాయితీగా ఉద్యోగ బాధ్యతలతో ప్రజలందరికీ సేవ చేస్తానని, ఈ ఉద్యోగం రావడానికి నన్ను వెన్నంటి సహకరించిన మా భర్త విజయ్ అత్త ,మామలు సదానందం శ్రీకళ లకు , కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెను నలంద విద్యాలయాల కరెస్పాండెంట్ డోలి సత్యనారాయణ, కళ్లెం వీరారెడ్డి , టీఎన్జీవోస్ జిల్లా బాధ్యులు పమ్మిరాజు, మరసం అధ్యక్షులు మద్దెర్ల రమేష్, ,దుప్పటి శ్రీనివాస్, మెంతుల శ్రీనివాస్ ,ఏనుగు తల ఉప్పలయ్య, చొప్పరి శ్రీనివాస్ తదితరులు ఆమెను ఘనంగా సన్మానించారు.

# ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.29) జనసముద్రం న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సుందరయ్య భవన్లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ (ఐద్వా) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ మనువాదాన్ని వ్యతిరేకిద్దాం మహిళా హక్కులకై ముందుకు సాగుదాం ఊరువాడ బతుకమ్మ ఆడుదాం అనే నినాదంతో జిల్లాలో వివిధ మండలాల్లో బతుకమ్మ సంబరాలు ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని బానిస కాలం నాటి ఆలోచనలు ప్రేరేపిస్తున్న మనువాదాన్ని వ్యతిరేకించాలని,మహిళల హక్కుల సాధనకు మహిళలందరూ



ఉద్యమించాలని పిలుపునిచ్చారు.బతుకమ్మ పండుగ మన సాంస్కృతి, ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతికగా తీరక్క పూలతో మన జీవన సాంస్కృతిని తెలియపరిచే విధంగా పండుగల్లో మహిళలు చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ ఆడుకునే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు.ఒకప్పుడు బతుకమ్మ పండుగ భూస్వాముల గడీలలో ఆడే పండుగను తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సమయంలో ఆంధ్ర మహాసభ పిలుపుతో మల్లు స్వరాజ్యం లాంటి అనేకమంది మహిళలు అన్ని వర్గాల ప్రజలలో తీసుకుపోవాలని ఈ పండుగను గ్రామాలలో వాడవాడలలో ఆడించారు అని అన్నారు.తెలంగాణ సాంస్కృతి,సాంప్రదాయాలు గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి భువనగిరి పట్టణ కార్యదర్శి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు పట్టణ అధ్యక్షురాలు మాయ రాణి,పట్టణ కోశాధికారి గంధమల్ల బాలమణి,పట్టణ సహాయ కార్యదర్శి మాటూరి కవిత,ఎన్ పి ఆర్ డి జిల్లా నాయకురాలు కొత్త లలిత,ఐద్వా నాయకురాలు వల్దాసు జంగమ్మ,గడ్డం వాణి,వడ్డెబోయిన స్వప్న, గద్దె లత, మంగమ్మ,ఎస్ లావణ్య, శోభ, ప్రీతి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ తహసిల్దార్ గా చంద్రశేఖర్

**జనసముద్రం న్యూస్, కోహెడ ,సెప్టెంబర్ 29: ( కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండల తహసిల్దార్ గా పంపరి చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ మహమ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్ తొగుట మండలానికి బదిలీ పై వెళ్లారు. బెజ్జంకి లో పనిచేసిన చంద్రశేఖర్ కోహెడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,రెవెన్యూ పరిధిలో సమస్యలను పరిష్కరించి శక్తి వంచన లేకుండా సేవలందిస్తానన్నారు.

# మహాసర్వస్వతి దేవి గా అమ్మవారి అలంకారణ

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**



అమనగల్ పట్టణంలోని భక్త మార్కండేయ దేవస్థానంలో రాజరాజేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాసరస్వతి దేవి గా అమ్మవారు దర్శనమిచ్చారు. అయిలబోయిన గాయత్రి రామకృష్ణ దంపతులు పూజలు నిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ .రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్.శ్రీ గోలి శ్రీనివాస్ రెడ్డి. ఆలయ అర్చకులు విజ్ఞయ్ శర్మ తో కలిసి పద్మశాలి సంఘం నాయకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు. ఎంగలి బాలకృష్ణయ్య, కార్యదర్శి అవ్వారి శివలింగం,కోశాధికారి గాజుల సత్యరాములు,యువజన సంఘం అధ్యక్షుడు. మామిడిశెట్టి రవి, ప్రధాన కార్యదర్శి చెరుకు రవి,కార్యదర్శి గుద్దేటి మహేష్ నేత,మహిళ సంఘం అధ్యక్షురాలు.అప్పం అలివేలు,పద్మశాలి సంఘం నాయకులు అప్పం శ్రీను,ఎంగలి యాదగిరి, మసున గిరి,మసున మురళీధర్, ఎంగలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు....

## తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు

- షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం
- అక్టోబర్ 23 ,27 తేదీల్లో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు
- అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో సర్పంచ్ ఎన్నికలు

**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 29:(కోహెడ ప్రసాదరావు)**




తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రంలోని31 జిల్లాలో 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహణ ఎన్నికల సంఘం షెడ్యూల్డ్ ప్రకటనను సోమవారం జారీ చేసింది. 5749 ఎంపీటీసీ, 565 జడ్పిటిసి, 12733 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మొదట ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు జరగనున్నాయి. రెండు విడతల్లో ఎన్నికలు జరుగుతాయి.అక్టోబర్ 9వ తేదీనా ఎన్నికల నోటిఫికేషన్ వెలబడనున్నదని అధికారులు తెలిపారు. అక్టోబర్ 23,27 తేదీల్లో ఎంపీటీసీ జెడ్పిటిసిల ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 11ఎంపీటీసీ, జెడ్పిటిసిఎన్నికల ఫలితాలు వెలుపడతాయి. మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. సర్పంచ్ ఎన్నికలు అక్టోబర్ 31,నవంబర్ 4,8 తేదీల్లో,అదే రోజుల్లో పలితాలు వెలబడనున్నాయి. సోమవారం నుండే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని అధికారులు తెలిపారు.

## రేషన్ డీలర్స్ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ...

● కలెక్టరేట్ ముందు నిరసన ...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోరాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ ఎలుగల రాజయ్య ఆధ్వర్యంలో . భారీ ర్యాలీ ,నిరసన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేషన్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల శంకర్ పాల్గొన్నారు. ముందుగా భువనగిరి పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడితో , సహచర రేషన్ డీలర్ల తో కలసి మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ను పూలమాల సమర్పించి . అక్కడి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి. కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టి. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గౌరవ కలెక్టర్ గారికి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడుతూ మాకు రావలసిన 6 నెలల బకాయి కమిషన్ వెంటనే విడుదల చేయాలని , అలాగే



ఐ ఎన్ జి పాయింట్ గోదాంలో తూకంతో కూడిన బియ్యాన్ని వేయాలని , అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వారి మేనిఫెస్టోలో పెట్టిన రు 5000 లో గౌరవ వేతనం మరియు ప్రతీ క్వింటాల్ కు 300 రు ల కమిషన్ వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని , అలాగే ప్రతినెల డీలర్ అమ్మిన దానికి ఐదవ తేదీ లోపల కమిషన్ గతంలో మాదిరిగా ఒకే సారి వేయాలని , స్టేట్ – సెంట్రల్ అని లేకుండా ప్రభుత్వమే చొరవ తీసుకోవాలని , ఎందుకంటే మేము రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్నందున ఇట్టి విషయంలో ప్రభుత్వమే చొరవ తీసుకోవాలని, వారు సందర్భంగా ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ గోదా శ్రీరాములు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మన్నె యాదగిరి , జిల్లా ఉపాధ్యక్షులు సూర్వీ వెంకటేష్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేష్ , జిల్లా కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు గుజ్జ అశోక్ , సీత సత్యనారాయణ , రాపోలు సరస్వతి– అశోక్ , గీసుకొండ సంజీవయ్య , నర్సిరెడ్డి , మోత్కూరు ఐ ఎన్ జి గా లేదు పాయింట్ అధ్యక్షులు సైదులు , అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులతో జిల్లా రేషన్ డీలర్లు , మహిళా రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## అడ్వకేట్ వీసం రాములు గారికి జాతీయ కవి సమ్మేళనం గుర్రం జాషువా గారి అవార్డు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30**
**హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి.**
తెలుగు కళా రత్నాలు సంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మహాకవి.కవి చక్రవర్తి శ్రీ గుర్రం జాషువ్ గారి జయంతి సందర్భంగా జాతీయ కవి సమ్మేళనం గుర్రం జాషువా గారి అవార్డు ప్రధానం సీని సంగీత విభావరి పాటల పోటీలలో హుజూర్నగర్ సూర్యాపేట జిల్లా గోవిందాపురం చెందిన వీసం రాములు గారికి శాలువా గజమాల పూల మాలతో ఘనంగా సత్కరించారు పాటల పోటీలలో ప్రధమ బహుమతి అందుకున్నాడు



## అమ్మవారి ఆలయాలను దర్శించుకున్న బిఆర్ఎస్ నేతలు



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**
మల్కాజిగిరి దేవి నవరాత్రులను పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ అంబా భవాని ఆలయం సాయి నగర్ ఇందిరా నెహ్రూ నగర్ బిహారీ బస్తి తదితర ప్రాంతాలలో అమ్మవారి మండపాలు ఆలయాలలో మాజీ ఎంపీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మేకల రాము యాదవ్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

● హోరెత్తిన బతకమ్మ పాటలు
● వెల్లి విరిసిన మహిళల సంబరాలు

**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 2: కోహెడ (ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగాను ప్రశాంతంగానే జరిగాయి. బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు బతకమ్మ ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య గడిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ వేడుకల సందర్భముగా ఉదయాన్నే మహిళలు తలంట స్నానాలు ఆచరించి బతకమ్మ ను రంగురంగుల పూలతో పేర్చారు. తీరక్క పూలతో బతకమ్మను అత్యంత సుందరంగా పెద్దదిగా పేర్చేందుకు మహిళలు పోటీపడ్డారు. బతుకమ్మ మధ్యన పసుపుతో చేసిన గౌరమ్మను పెట్టి పూజలు నిర్వహించారు. అనంతరము పులిహోర తదితర



వంటకాలతో నివేదనలు గావించి సాయంత్రం వేళలో ముఖ్య కూడళ్ల లోను దేవాలయాల్లోనూ బతుకమ్మలను ఉంచి లయబద్ధంగా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో, ఏమేమి పువ్వప్పునే గౌరమ్మ అంటూ పాటలు పాడారు. బతుకమ్మల చుట్టూ వలయాకారంగా తిరగుతూ,లయబద్ధంగా



చప్పట్లు చరస్తూ, బతకమ్మ పాటలతో మధురంగా పాడుతూ ఆకట్టుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన పాత మిత్రులు స్నేహితులతో పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ గడిపారు. అనంతరము స్థానిక చెరవుల పథకంలను నిమజ్జనం చేసి పసుపు గౌరమ్మను ముత్తైదువలు చెంపలకు రాసుకుని తరించారు. తమ వెంట తెచ్చుకున్న ప్రసాదములను ఒకరికొకరు ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటి నమ్మా వాయనము అంటూ ఇచ్చి పుచ్చుకున్నారు. బతకమ్మ ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై అభిలాష ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు

● అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.29) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ పట్టణ కేంద్రంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ 9వ వార్షికోత్సవం( హారిక స్కూల్ లైన్)





శరన్నవరాత్రులు ఉత్సవాల్లో కొలువుదీరిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణిత పింగల్ రెడ్డి దంపతులు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొన్న బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,సహకార సమితి డైరెక్టర్ సత్తయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ వార్డు సభ్యులు,మంగ లింగేష్,రోడ్డ శ్రీనివాస్,పొట్ట అంజి,నెల్లుట్ల శ్రీశైలం,పట్టణ ప్రముఖులు,పంజాల లాలయ్య,సోమ ముత్యాలు,నెల్లుట్ల సుధాకర్,బసవరాజు,అంజిరెడ్డి,పంజాల శ్రీనివాస్ గౌడ్,ఎండి మోయిన్,ఉప్పలంచి శ్రీకాంత్,పంజాల సదానందం గౌడ్,ఓవల్దాస్ మహేష్,మహేష్,గౌతమ్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత శరన్నవరాఉత్సవాలలో భాగంగా శ్రీ ఇలియాస్ మహమ్మద్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ..

● ఇలియాస్ మహమ్మద్ కి ఘనంగా సన్మానించిన యూత్ సభ్యులు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి పట్టణంలో 10వ వార్డు హౌసింగ్ బోర్డ్ భక్త భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రోత్సవాలు 6వ రోజు సందర్భంగా ఇలియాస్ మహమ్మద్ గారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ 10వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్



గారు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ గారు 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కుల మతాలకు దుర్గ మాత శరన్నవరాఉత్సవాలు ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది భారతదేశంలో లౌకికతత్వానికి భిన్నత్వంలో ఏకత్వంలో సాంప్రదాయ పరిస్థితులను అనుసరించి భువనగిరిలో కూడా దుర్గామాత వద్ద కులాలకు మతాలకు అతీతంగా మైనార్టీ సోదరులు పూజలు నిర్వహించి అన్న ప్రసాద దాతగా నిలవడమే చారిత్రాత్మక విషయం అని ప్రజలందరూ కొనియాడడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శీలం క్రాంతి రెడ్డి బింగి నరేష్ చిన్న సందీప్ రాజా మల్ల భరత్ వంశీ శ్రీకాంత్ శివ తిలక్ సాయి అఖిల్ బిట్టు మాటూరి బాలేశ్వర్ అమానత్ ఇమ్రాన్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భువనగిరి పట్టణంలో దొంగ నోట్ల కలకలం....

● దొంగ నోట్ల చలామణి నీ పట్టివేత...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
బోనగిరి పట్టణంలోని పల్లెర్ల నాగేంద్రబాబు, కిలానగర్ లో మొబైల్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.. ఈరోజు ఉదయం 11:29 నిమిషాలకు అతని వద్దకు ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తన దగ్గర 11 వేల రూపాయల నగదు ఉందని తన బంధువులకు ఫోన్ పే చేయాలి అని రిక్వెస్ట్ చేయగా అట్టి మొబైల్ షాప్ ఓనర్ తన యొక్క ఫోన్ పే ద్వారా అతను చెప్పిన నెంబర్కు ఫోన్ పే చేసినాడు.. తర్వాత అట్టి వ్యక్తి ఇచ్చినటువంటి 11000 నగదును తీసుకున్నాడు . అ తర్వాత చెక్ చేయగా అవి నకిలీవని తెలిసింది ...ఇట్టి నకిలీ నోట్లనునిజమైన నోట్లు గా నమ్మపలికి మార్చినటువంటి వ్యక్తి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోగలరు అని కోరగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగింది..




## గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

● జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా పొట్ట యాదమ్మ,నకిరేకంటి రాము

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.29) జనసముద్రం న్యూస్ బీబీనగర్:–**
గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( సిఐటియు) నూతన జిల్లా కమిటీని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి ప్రకటించడం జరిగింది. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా మహాసభలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలుగా పొట్ట యాదమ్మ(బీబీనగర్),జిల్లా ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి రాము (రామన్నపేట ),జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బందెల బిక్షం (రామన్నపేట ),కోశాధికారిగా గడ్డం ఈశ్వర్ (బీబీనగర్), ఉపాధ్యక్షులుగా కొండే నర్సింహా (వలిగొండ), బాలరాజు (బొమ్మలరామారం), పరమేష్ (మోటకొండూర్), సహాయ కార్యదర్శిలుగా మంద యాదగిరి (బీబీనగర్ ),స్వామి (భువనగిరి )మాంద్ర శ్రీను



(చౌటుప్పల్),కిష్టయ్య (ఆత్మకూరు )బాబు (పోచంపల్లి ) తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై



సిఐటియు ఆధ్వర్యంలో చేసే పోరాటాల్లో ముందుంటామని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొట్ట యాదమ్మ నకిరేకంటి రాము తెలియజేశారు.

## భువనగిరి లో ఎఫ్ టి టి హెచ్ ప్రమోషనల్ ర్యాలీ

● ప్రజల నుండి అద్భుతమైన స్పందన
● ముఖ్య అతిథులుగా ఏజీఎం గురువయ్య




**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.29) జనసముద్రం న్యూస్ భువనగిరి:–**
బిఎస్ఎన్ఎల్ యొక్క కొత్త ఎఫ్ టి టి హెచ్ ప్లాన్‌లు – రూ.299 మరియు రూ.399 – ప్రచారం భాగంగా పట్టణంలో దాదాపు 3 కిలోమీటర్ల మేరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎస్ఎన్ఎల్ ఎటిఎం గురువయ్య పాల్గొని పాదాచారులకు మరియు ప్రజలకు బిఎస్ఎన్ఎల్ కల్పించే ప్లాన్ల గురించి వివరించారు. టీవీ ఛానెల్‌లతో పాటు ప్రముఖ ఓటిటీ ప్లాట్‌ఫారమ్‌లను కూడా అందిస్తామని అన్నారు. ఈ ర్యాలీకి ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభించిందని,బిఎస్ఎన్ఎల్ యొక్క సరసమైన మరియు విలువలతో కూడిన బ్రాడ్‌బ్యాండ్ సేవలపై పెడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి ఈ మధుకర్ జేటీఓలు భీమా గుగులోతు,సతీష్ కె,రమేష్ గుగులోతు టెలికాం టెక్నీషియన్లు గోపాల్,కిష్టయ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వల్బాపూర్ గ్రామంలో

- చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ

**జనసముద్రం న్యూస్ 29 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా, సాంప్రదాయ సంస్కృతికి ప్రతిరూపంగా సద్దుల బతుకమ్మ పండుగను వల్బాపూర్ గ్రామంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు తెల్లవారుజామునే వివిధ రకాల పూలను సేకరించి, సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను అలంకరించారు. మధ్యాహ్నం నుంచి గ్రామ వీధులు బతుకమ్మ పాటలతో, పూల వాసనలతో సందడిగా మారాయి. రంగురంగుల చీరలు, సంప్రదాయ ఆభరణాలతో అందంగా ముస్తాబైన మహిళలు గుంపులుగా చేరి, బతుకమ్మ చుట్టూ వలయం వేసి ఆడిపాడుతూ పండుగను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. పెద్దలు, యువత, చిన్నారులు కలిసి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామ పెద్దలు, బతుకమ్మ పండుగ ఆడబిడ్డల సాంప్రదాయాల





ప్రతిబింబమని, సామాజిక ఐక్యతకు సంకేతమని పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకల్లో యువతీ యువకులు కూడా ఉత్సాహంగా పాల్గొనడం ఆనందకరమని అన్నారు. గ్రామ ప్రజందరి ఆధ్వర్యంలో ఈ వేడుకలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలకు బహుమతులు పంపిణీ చేయడంతో పాటు, బతుకమ్మ పాటల్లో మెప్పించిన గుంపులకు ప్రత్యేక సత్కారాలు జరిపారు. సాయంత్రం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి, సంప్రదాయం ప్రకారం గ్రామ చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు. పూలతో నిండిన చెరువులో బతుకమ్మలు నిమజ్జనం కావడంతో అందరూ ఒకే స్వరంతో బతుకమ్మ పాటలు పాడుతూ వాతావరణాన్ని మరింత భక్తి%-%ఆనంద మయంగా మార్చారు. వల్బాపూర్ గ్రామ సద్దుల బతుకమ్మ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనడం ద్వారా సామూహికత, ఆనందం, సాంప్రదాయం సమ్మిళితమై గ్రామం పండుగ వాతావరణంలో కళకళలాడింది.

# పెద్దపాపయ్య పల్లె గ్రామం లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- హోరెత్తిన బతకమ్మ పాటలు
- వెల్లి విరిసిన మహిళల సంబరాలు

**జనసముద్రం న్యూస్ , హుజురాబాద్ సెప్టెంబర్ 29**

హుజురాబాద్ మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రశాంతంగా జరిగాయి. బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు బతకమ్మ ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య గడిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ వేడుకల సందర్భముగా ఉదయాన్నే మహిళలు తలంట స్నానాలు ఆచరించి బతకమ్మ ను రంగురంగుల పూలతో పేర్చారు. తీరక్క పూలతో బతకమ్మను అత్యంత సుందరంగా పెద్దదిగా పేర్చేందుకు మహిళలు పోటీపడ్డారు. బతుకమ్మ మధ్యన పసుపుతో చేసిన గౌరమ్మను పెట్టి పూజలు నిర్వహించారు. అనంతరము పులిహోర తదితర వంటకాలతో నివేదనలు గావించి సాయంత్రం వేళలో ముఖ్య కూడళ్ల లోను దేవాలయాల్లోనూ



బతుకమ్మలను ఉంచి లయబద్ధంగా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో, ఏమేమి పువ్వప్పునే గౌరమ్మ అంటూ పాటలు పాడారు. బతుకమ్మల చుట్టూ వలయాకారంగా తిరగుతూ,లయబద్ధంగా చప్పట్లు చరస్తూ, బతకమ్మ పాటలతో మధురంగా పాడుతూ ఆకట్టుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన పాత మిత్రులు స్నేహితులతో పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ గడిపారు. అనంతరము స్థానిక చెరువుల పథకంలను నిమజ్జనం చేసి పసుపు గౌరమ్మను ముత్తైదువలు చెంపలకు రాసుకుని తరించారు. తమ వెంట తెచ్చుకున్న ప్రసాదములను ఒకరికొకరు ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటి నమ్మా



వాయనము అంటూ ఇచ్చి పుచ్చుకున్నారు. బతకమ్మ ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై అభిలాష ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే జారె

**జనసముద్రంన్యూస్ అశ్వారావుపేట.**

ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొన్నారు మున్సిపాలిటీ పరిధిలో గతంలో నిర్మించబడిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేసి ఇండ్లు కేటాయించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అశ్వారావుపేట కొత్త మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.15 కోట్లు నిధులు మంజూరు చేసిందని ఈ నిధులతో నూతన మున్సిపాలిటీ భవనం ఆధునిక మున్సిపల్ మార్కెట్ పబ్లిక్ టాయిలెట్లు ట్యాంక్ బండ్ అభివృద్ధి దొంతికుంట



చెరువు నందు సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టబడనున్నామని తెలిపారు. అశ్వారావుపేట దమ్మపేట మండలపల్లి చంద్రుగొండ బస్ స్టాండ్ ల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను తెలియజేసారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త బీటీ రోడ్లు రైతుల కోసం పంట పొలాలకు వెళ్లేందుకు గ్రావెల్ రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మాణం కోసం కూడా నిధులు సమీకరించామని త్వరలోనే ఈ. అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు. ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు. దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి. ఎమ్మార్వో రామకృష్ణ మున్సిపల్ కమిషనర్ నాగరాజు. పలు శాఖల అధికారులు మండల నాయకులు జూపల్లి ప్రమోద్. చిన్నంశెట్టి సత్యనారాయణ. మి%శీ%డ హరిబాబు. సురపనేని ఫణీ . వేముల ప్రతాప్. మోర్ల వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు ఘనంగా ఆయుధపూజ

- దేవీ నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్: 29**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోమవారం హేమచంద్రాపురం గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్ సీఐలు ఆర్ఐలు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు ఆయుధ పూజ అనంతరం వాహన పూజ



నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులు సిబ్బందికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జిల్లా పోలీసు అధికారులు సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పురోహితులపై దుష్ప్రచారం

- హిందూ ధర్మం పై పరోక్ష దాడే అవుతుంది!గాయత్రి బ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల..

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**



భద్రాద్రి గోదావరి స్నానఘట్టాల వద్ద భక్తులకు సేవలందిస్తున్న పురోహితులపై కొందరు పనికట్టుకొని దుష్ప్రచారం చేయడం విచారకరమని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల రవికుమార్ శర్మ ఓ ప్రకటన లో తెలిపారు. ఇలాంటి దుష్ప్రచారం చెయడం అంటే పరోక్షంగా హైందవ ధర్మానికి వ్యతిరేకంగా చేస్తున్న ప్రచారంలో భాగమేనని వారు పేర్కొన్నారు. అంతే కాదు ఇలాంటి దుష్ప్రచారం పేద బ్రాహ్మణుల యెడల వివక్షత చూపడమేనని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే బ్రాహ్మణ సంఘాల ద్వారా పరిష్కరించుకుంటే హుందాగా ఉంటుంది,బహిరంగ విమర్శలు భద్రాచల దివ్య క్షేత్ర ప్రతిష్టను దెబ్బతీయడమేనని అన్నారు. ఇటీవల భద్రాద్రి గోదావరి స్నానఘట్టాల వద్ద రామ భక్తుడి పై జరిగిన దాడి దురదృష్టకరమని, ఈ దాడితో పురోహితులకు సంబంధం లేకపోయినా వారిపై విమర్శలు చేయ డం మంచి సాంప్రదాయం కాదని పురోహితులు తెలిపారు. ఇలాంటివి పునరావృతం కాకుండా అందరూ భాద్యత వహించాలని పేర్కొన్నారు.

# గేటు మీద పడి సిఐఎస్ఎఫ్ ఏఎస్ఐ మృతి,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29:**



జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో సోమవారం అడ్మిన్ బిల్డింగ్ వద్ద విధుల్లో ఉండగా ప్రధాన గేటు మీద పడడంతో సిఐఎస్ఎఫ్ ఏఎస్ఐ, గా విధులు నిర్వహిస్తున్న నరహరిశెట్టి అర్జున సారధి మృతి చెందాడు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం సిఐఎస్ఎఫ్ ఏఎస్ఐ విధులు నిర్వహిస్తున్న నరహరిశెట్టి అర్జున సారధి, విధులు లో భాగంగా 28వ తేదీన సాయంత్రం జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అడ్మిట్ బిల్డింగ్ వద్ద సాయంత్రం 6 గంటలకు విధి నిర్వహణలో చేరి విధులు నిర్వహిస్తున్న సందర్భంలో 29వ తారీఖున 8 గంటల 40 నిమిషాలకు అడ్మిన్ బిల్డింగ్ ప్రధాన గేటు మూసివేస్తున్న సమయంలో గేటు ఊడి పోయి మీద పడడంతో, తోటి సిబ్బంది వెంటనే సింగరేణి ఏరియా హాస్పటల్ కు తరలించారని డాక్టర్లు పరీక్షించి అప్పటికే చనిపోయాడని నిర్ధారించారని తెలిపారు

# మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు...

- సంతోషంగా ఆడి పాడిన మహిళలు..

**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29.**



పూలను పూజించి,పకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ,తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగ వేడుకలను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని 17గ్రామాల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి. సోమవారం ఉదయం నుంచే ఆడబిడ్డల సందడి మొదలైంది. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను సాయంత్రం ప్రముఖ కూడళ్ల వద్దకు చేర్చి ఆడిపాడగా,ఊరారా జాతర సాగింది. ఊర చెరువుల వద్ద విద్యుత్ బల్బులను ఏర్పాటుచేసి,పలు గ్రామాల్లో డీజే లను ఆయా గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు,కార్యదర్శిలు మహిళలకు,ప్రజలకు ఇబ్బందులు పడకుండా తగు ఏర్పాట్లను చేశారు.

# పర్మిషన్ లేని బహుళ అంతస్తుల నిర్మాణం.. మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.29) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**



పర్మిషన్ లేకుండా ఐదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నాడని పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యానందకు ఫిర్యాదు చేసిన స్థానిక నివాసుడు శివ. నారపల్లి టీచర్స్ కాలనీ 46 సర్వే నెంబర్ లో హాస్టల్ కోసం నిర్మిస్తు జి ప్లస్ టు పర్మిషన్ తీసుకొని ఆరు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారని ఫిర్యాదు. పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న హాస్టల్ లో విద్యార్థులకు జరగరాని సంఘటన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు. పర్మిషన్ లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణం చేస్తున్నాడని చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు. పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సోమవారం పోచారం మున్సిపల్ లో జరిగే ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. పర్మిషన్ ఒకటి కట్టేది మరొకటి అని ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు.

# సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.29) జనసముద్రం న్యూస్**



పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో 8వ రోజు మహా సరస్వతి అలంకరణలో దర్శనం ఇచ్చున అమ్మవారు. దేవి శరన్నవారత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు నిర్వహించే నవ చండీ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు,మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,నాబోతు సిద్ది రాములు గుప్తా,చెన్నమనేని వెంకట రావు,మోహన్ రావు,పానుగంటి నర్సింహా రావు,గాలి బిక్షపతి,వేణుగోపాల్ శర్మ, రాంమూర్తి, కార్తీక్ పంతులు కౌశిక్ పంతులు, వినీల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈగ సురేందర్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29:**
జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన ఈగ సురేందర్ ,ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ (వ్యక్తిత్వ వికాసం) సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 243 బ్యాచ్ శిక్షణలో మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ట్రైనర్ సర్టిఫికేట్‌ను అందుకున్నారు. 35 రోజులపాటు ఆన్‌లైన్ "జూమ్" క్లాసుల్లో ఉచితంగా వ్యక్తిత్వ వికాస పాఠాలు అభ్యసించిన ఆయన, అనంతరం 2 రోజుల ఆఫ్‌లైన్ శిక్షణలో లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ లో తన ప్రతిభను ప్రదర్శించారు. శిక్షణ ముగింపులో ఇంపాక్ట్ ఫౌండర్ గురూజీ శ్రీ గంపా నాగేశ్వరరావు , స్వయంగా సర్టిఫికేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో విద్యార్థులు, యువత చెడు



వ్యసనాలకు బానిస అవుతున్నారు. అలాంటి వారికి సరైన దిశలో మార్గనిర్దేశం చేసి, తమ శక్తిపై నమ్మకం పెంపొందించి ఉన్న స్థితి నుండి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం కోసం ఈ కోర్సు ఎంతో ఉపయోగపడుతుంది" అన్నారు. అలాగే ఇంపాక్ట్ నేషనల్ హెడ్ బోర్డ్ శ్రీ సుధీర్ బంధం రావూరి మాట్లాడుతూ, "ఎవరైనా నీ గురించి మాట్లాడుతున్నప్పుడు దాన్ని స్వీకరించే విధానమే నీ విలువని పెంచుతుంది. సందర్భానికి తగ్గట్లు మాట్లాడే విధానము అలవర్చుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ప్రెసిడెంట్ శ్రీ త్రినాధ్ , ఇంచార్జ్‌లు సాయి ఆపేక్ష , కొలిపాక నాగలక్ష్మి, కో ఆర్డినేటర్లు:జనార్దన్ రెడ్డి, మోహన్ పాటిల్, భాస్కర్ రావు, అరవింద , మెంటార్‌లు రాజు జంగిలి, మహేష్, పుష్పలత, రమ్య సుధ, శశి రేఖ,సిరి వడ్లమూడి, దస్తప్ప , పీతాంబర తదితరులు పాల్గొన్నారు. "ఇంటికొక స్పీకర్ ఊరికొక ట్రైనర్" అనే నినాదంతో ముందుకు వెళ్తున్న ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ కోర్సులు పూర్తిగా ఉచితమని, ఇవి యువత వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడటమే కాక సమాజంలో శక్తివంతమైన వ్యక్తులుగా ఎదగడానికి మార్గం చూపుతాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ రాజన్నపేట గ్రామంలో

- చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29 ఎల్లారెడ్డిపేట మండలం**





ఎల్లారెడ్డిపేటమండలం రాజన్నపేట గ్రామంలో అంగరంగ వైభవంగా తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా సాంప్రదాయ సంస్కృతికి ప్రతిరూపంగా సద్దుల బతుకమ్మ పండుగను రాజన్నపేట గ్రామంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు గ్రామంలోని మహిళలు తెల్లవారుజామునే వివిధ రకాల పూలను సేకరించి సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను అలంకరించారు మధ్యాహ్నం నుంచి గ్రామ వీధులు బతుకమ్మ పాటలతో పూల వాసనలతో సందడిగా మారాయి రంగురంగుల చీరలు సంప్రదాయ ఆభరణాలతో అందంగా ముస్తాబైన మహిళలు గుంపులుగా చేరి బతుకమ్మ చుట్టూ వలయం వేసి ఆడిపాడుతూ పండుగను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు పెద్దలు యువత చిన్నారులు కలిసి పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయారు ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామ పెద్దలు బతుకమ్మ పండుగ ఆడబిడ్డల సాంప్రదాయాల ప్రతిబింబమని సామాజిక ఐక్యతకు సంకేతమని పేర్కొన్నారు బతుకమ్మ వేడుకల్లో యువతీ యువకులు కూడా ఉత్సాహంగా పాల్గొనడం ఆనందకరమని అన్నారు గ్రామ ప్రజలందరి ఆధ్వర్యంలో ఈ వేడుకలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలకు బతుకమ్మ పాటల్లో మెప్పించిన గుంపులకు ప్రత్యేక సత్కారాలు జరిపారు సాయంత్రం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి సంప్రదాయం ప్రకారం గ్రామ చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు పూలతో నిండిన చెరువులో బతుకమ్మలు నిమజ్జనం కావడంతో అందరూ ఒకే స్వరంతో బతుకమ్మ పాటలు పాడుతూ వాతావరణాన్ని మరింత భక్తి%-%ఆనంద మయంగా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామ సద్దుల బతుకమ్మ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనడం ద్వారా సామూహికత ఆనందం సాంప్రదాయం సమ్మిళితమై గ్రామం పండుగ వాతావరణంలో కళకళలాడింది.

# ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు,

- జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి) అమలు,
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**
మహబూబాబాద్ జిల్లా, లో జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాలు నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు, జిల్లాలో ఎంపీటీసీ (193), జడ్పిటిసి(18) స్థానాలకు ఎన్నికల



నిర్వహణ నిమిత్తం ఆర్వోలు (22) అసిస్టెంట్ ఆర్వోలు (22) లను నియమించి ఇప్పటికే శిక్షణ పూర్తి చేయడం జరిగిందని, ఎంపిటిసి జడ్పిటిసి పోలింగ్ కేంద్రాలు (1066), ప్రభుత్వ గెజిట్ ప్రకారం రెండు దఫాలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు, హైదరాబాదు నుండి స్టేట్ ఎలక్షన్ కమిషన్ అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, (482)గ్రామపంచాయతీ లకు సంబంధించిన సర్పంచ్ ఎన్నికలు జిల్లాలో మూడు దఫాలుగా నిర్వహించనున్నట్లు అందుకోసం (182) మంది ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు (578) మందిని నియమించి, పోలింగ్ కేంద్రాలు (4110) ద్వారా ఎన్నికలు నిర్వహించడం కోసం సిద్ధంగా ఉన్నామని, ఎన్నికల నియమావళి అనుసరించి జిల్లా స్థాయి అధికారులు అందరిని నోడల్ అధికారులుగా నియమించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి పక్కగా అమలు చేయడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కి తెలిపారు, ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె. అనిల్ కుమార్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, సంబంధిత అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు

# మహా గౌరీ అలంకారంలో మానసా దేవి



పరాశక్తి అవతారమైన మానసా దేవి అమ్మవారిని మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరతాయని, సంతానం లేని భక్తులు అమ్మవారి ముందు వరపడితే సంతానం కల్పించే కల్పవల్లిగా మానసా దేవి అమ్మవారిని మొక్కుకుంటారు. దసరా మహోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని మహా గౌరీ అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అదేవిధంగా వరికుంటపాడు లోని శ్రీ నాగర్పమ్మ ఆలయంలో అమ్మవారిని మహిషాసుర మర్ధని అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు సహస్ర దీపాలంకరణ, కుంకుమార్చన, అర్చన, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చినటువంటి భక్తులందరికీ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు ఆలయాన్ని పలు రకాల పుష్పాలతోనూ పలు రకాల విద్యుత్ దీపాలతోనూ సుందరంగా అలంకరించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ముందు కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు.

# జిలుగుల గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్న గ్రామ మహిళలు

**జనసముద్రం న్యూస్ 29 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం**
ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు గుమికూడి పూలతో బతుకమ్మలను పేర్చి ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ మంతా పూల వనంలా మారి అల్లరిముద్దుగా కనిపించింది.మహిళలు పూలతో అలంకరించిన బతుకమ్మలను ఆటపాటలతో పాడుతూ, నృత్యాలతో ఆరాధించారు. తొలిరోజు భాద్రపద బహుళ



అమావాస్యనాడు ఎంగిలిపూల బతుకమ్మను పేర్చి గౌరమ్మకు నైవేద్యాలు సమర్పించారు. తొమ్మిది రోజుల పాటు పల్లెలు, పట్టణాలు పూలతో కళకళలాడుతూ ఈ పండుగ ప్రత్యేకతను చాటాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మగా మహిళలు గౌరమ్మను పూజించి, ఊరి చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం పుణ్యస్త్రీలు ఒకరికి ఒకరు పసుపు కుంకుమలు ఇచ్చి మాంగల్య గౌరీగా భావించి ఆరాధించారు.గ్రామ మహిళలు మాట్లాడుతూ..బతుకమ్మ పండుగ సమిష్టి తత్వాన్ని, ఐక్యతను, సాంప్రదాయ సౌందర్యాన్ని చాటి చెప్పే పండుగ అని, ప్రకృతిలో పూల ప్రాధాన్యాన్ని, ముత్తయిదు తనానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవం విశిష్టమైనదని తెలిపారు. మొత్తంగా, జిలుగుల గ్రామంలో జరిగిన ఈ బతుకమ్మ సంబరాలు పల్లె వాతావరణానికి అందాన్ని, భక్తికి, ఆనందానికి ప్రతీకగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం విక్రయించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందే కానీ ఇప్పటి వరకు అన్ని సౌకర్యాలు కల్పించలేదని, దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణమోహన్, కృష్ణప్రసాద్ లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ రైతులకు గోనె సంచులను ఇవ్వకుండా వాటికి బదులుగా రూ.4 పైచిలుకు నగదు ఇస్తామని ప్రకటించారని, కూలిలను కూడా ఏర్పాటు చేయలేదన్నారు. తేమశాతం 17 శాతం మించకుండా ఉండాలనే నిబంధన కూడా రైతులకు ఇబ్బందికరమన్నారు. ఎడగారు పంట కాలం వేసవికాలం కాదని, పైగా అల్పపీడనాలతో వాతావరణం పూర్తిగా తేమ నిండి దన్నారు. ధాన్యాన్ని ఆరబోసేందుకు పరిస్థితులు కూడా అనుకూలంగా లేవన్నారు. ఆత్మకూరు మండలం కరటంపాడు, మహిమలూరు గ్రామాల్లోనూ, పట్టణంలోనూ మూడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం తెలిపిందని, ఆత్మకూరు చెరువు కింద 1500 నుంచి 2000 ఎకరాల వరి పంటను వేసినట్లు తెలిసిందని, ఈ క్రాప్ 900 ఎకరాలకు జరిగినట్లుగా మిగిలిన విస్తీర్ణానికి ఈ క్రాప్ నమోదు చేయాల్సి ఉందన్నారు. ఆత్మకూరు, అనంతసాగరం, చేజర్ల, మర్రిపాడు తదితర ప్రాంతాల్లో వరికోతలకు మరికొంత సమయం ఉందని, ఈ లోపు గోనె సంచులను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి సులభంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి దళారుల దోపిడి నుండి కాపాడాలని అన్నారు.

# మహిళా మణుల సద్దుల బతుకమ్మ సంబరాలు

**జనసముద్రం న్యూస్ కొత్తగూడ (సెప్టెంబర్ 29 2025**
కొత్తగూడ మండలంలోని రామన్నగూడెం గ్రామంలో మహిళలు భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించి నేడు పోయిరా బతుకమ్మ మా బ్రతుకులను బాగు చేయమ్మా మమ్ము దీవింపమ్మని వేడుకొంటూ ఆటపాటలతో అలరిస్తూ సద్దుల బతుకమ్మను విజయవంతముగా పూర్తి చేసుకొనుటకు ప్రతి ఇంటి నుండి ఉపవాస ప్రార్థనలు చేస్తూ బతుకమ్మ ను రంగురంగుల పూలతో అలరించి పేర్చి సర్వాంగ సుందరంగా నూతన వస్త్రములు ధరించి పసుపు కుంకుమలు సమర్పించి వారి వారి ఉన్నతికి తగ్గట్టుగా బతుకమ్మను 9 దినములు శ్రద్ధ శక్తులతో పూజించి నేడు బతుకమ్మను నిమజ్జనం చేయడానికి మహిళలు కదిలిన వేల గ్రామంలో శోభాయ మానంగా వీధులన్నీ సంతరించుకొని వీధి దీపాల వెలుగులో ఆటపాటలతో అలరించి 9 రోజులు పూజించిన బతుకమ్మకు వీడ్కోలు పలికే కార్యక్రమంలో మహిళలు యువతులు అందరూ పాల్గొన్నారు



రామన్నగూడెం గ్రామంలో గుగ్గిళ్ళ శృతి వైష్ణవి (టీచర్) పుష్ప కాంతమ్మ( అంగన్వాడి టీచర్ ) శ్యామల( ఉపాధ్యాయురాలు) కవిత ఉపేంద్ర రజిని సారమ్మ యాకమ్మ సాంబలక్ష్మి శ్వేత రాధిక అశ్విని అనూష మౌనిక ఈసం చిన్న సారమ్మ ఈకసారమ్మ తదితరులు పాల్గొన్నారు

# నేడు మంత్రి ఆనం పర్యటన

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మంగళవారం జిల్లాలో పర్యటించనున్నట్లు ఆయన క్యాంపు కార్యాలయ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.00 గంటలకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి అమ్మ వారికి సారేను సమర్పిస్తారని, 11.30 గంటలకు నెల్లూరు నగర మూలపేట శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తారన్నారు. అనంతరం సాయంత్రం 4.00 గంటలకు ఆత్మకూరు పట్టణం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద స్థానిక అధికారులతో సమావేశం, ప్రజా విజ్ఞప్తులు స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. రాత్రి 8.00 గంటలకు ఆత్మకూరు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# బతుకమ్మ కోలాటాల మహిళలకు చీరల పంపిణీ: చిలువేరు సమ్మయ్య గౌడ్

## మండల కేంద్రంలోని 3 గ్రామాలకు 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన సమ్మి గౌడ్







**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కోలాటాలు వేయనున్న
మహిళలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ చీరలను అందజేశారు..కేసముద్రం మండలంలోని, ఉప్పరపల్లి,అర్పణ పల్లి, అమీనాపురం గ్రామాలకు చెందిన100 మంది కోలాటం మహిళా సోదరీమణులకు ఎసల్ల సత్యనారాయణ, చాగంటి రాము,పబ్బతిసారంగం,మోడెం రాజుహరిణి,ఎర్రంశెట్టి అశోక్ ల ఆధ్వర్యంలో తమకు ఏకరూప చీరలు కావాలని మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అడుగగా ఆడబిడ్డలందరికీ అన్నలా అండగా ఉంటానని వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి సద్దుల బతుకమ్మనుపురస్కరించుకొనిచీరలను అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... ఆడబిడ్డలందరూ తనకు అక్క చెల్లెళ్ళు అని, వారిని తన తోబుట్టువులుగా భావించి అడగగానే చీరలను అందజేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని, నా అనేవారికి ఏ విషయంలోనైనా తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఆనందం లోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా కోలాటం మహిళలు మాట్లాడుతూ... అన్న మీ గొప్ప మనసుకు మీ ఔన్నత్యానికి మేము కృతజ్ఞతగా ఉంటామని, ఒక అన్నగా, ప్రతి కుటుంబానికి కొడుకులా మీరు మండల కేంద్రంలో అందిస్తున్న సేవలు మరువలేనివని, మీ ఆశయాలకు మేము ఎల్లవేళలా అండగా నిలుస్తామని తెలిపారు..

ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, లక్కాకుల సత్యనారాయణ, ఎసల్ల సత్యనారాయణ,చాగంటి రాము,మోడెంరాజు,పబ్బతిసారంగపాణి,కట్టన్న, విజేందర్ గౌడ్,గంధసిరి వెంకట్,రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# సిపిఆర్ చేసి వ్యక్తిని బ్రతికించిన :డాక్టర్ ప్రవీణ్ నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**

మహబూబాబాద్ లో గల శ్రీరామ క్లినిక్ డాక్టర్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి ప్రైవేట్ దవాఖాన నందు గతవారం 16వ తేదీన నెల్లికుదురు చెందిన సొందుఖాన్ 63 అనే శ్వాసకోశ మరియు హుద్రోహి అయిన వ్యక్తికి పూర్తి గా బీపీ లెవెల్ మరియు పల్స్ పడిపోయినటువంటి ఆయుషు పైవాడి ఇచ్చిన్నప్పటికి వెనువెంటనే ఆయనకు చికిత్సను అందించి సిపిఆర్ ఆక్సిజన్ వెంటిలేటర్ సదుపాయాలు అన్ని అందించి వెనువెంటనే వారికి కావాల్సిన చికిత్సను ఔషధాలను అందజేసి బ్రతికించినటువంటి డాక్టర్ ప్రవీణ్ నాయక్ కు వారు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపినారు నెల్లికుదురు నుండి వచ్చి నేను ఈరోజు బ్రతికి మీ దగ్గర చెకప్ నిమిత్తం వచ్చినాను అంటే నాకు మరో జన్మను ప్రసాదించిన మీకు నేను ఎంతో కృతజ్ఞుణ్ణి అని కంటతడి పెట్టినారు సొందుకాన్ వారి సతీమణి డాక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు ఇటువంటి డాక్టర్ మహబూబాబాద్ లో ఉండడం వ్యాధిగ్రస్తులకు దేవుడు ఇచ్చిన వరం అని భావిస్తున్నామని కొనియాడారు డాక్టర్ ప్రవీణ్ నాయక్ శ్వాసకోశ సంబంధిత హృద్రోగ జనరల్ మెడిసిన్ చేసి మానుకోటలో ఉండడం మానుకోట ప్రజలకు అదృష్టంగా భావిస్తున్నానని సొందుఖాన్ తన బాదాప్త హృదయంతో కన్నీటి పర్యంతమయ్యారు మహబూబాబాద్ ఉద్యోగులు పెన్షనర్లకు వెల్నెస్ సెంటర్ను వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మరియు పెన్షనర్లకు ఉద్యోగులకు మెడికల్ బిల్ రియంబర్స్మెంట్ లను ప్రభుత్వం వెంటనే చెల్లించి ఉద్యోగ పెన్షనర్లకు కాపాడాలని ప్రభుత్వానికి కోరినారు.

ఈ కార్యక్రమంలో టి ఎస్ సి పి ఎస్ ఇ యు రాష్ట్ర కార్యదర్శి షేక్ ముబీన్ అహ్మద్ మాట్లాడుతూ ఇటువంటి అనుభవజ్ఞులైన డాక్టర్లను ఉంచి వెల్నె సెంటర్ ను సమర్థవంతంగా నడిచే విధంగా ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల మరియు పాత్రికేయ మిత్రులకు ప్రభుత్వం ఆదుకోవాలని షాదుఖాన్ వంటి వ్యాధిగ్రస్తులకు ప్రాణాలు కాపాడిన డాక్టర్కు వారు అభినందించారు ఈ కార్యక్రమంలో సింగూ రమేష్ మున్సిపల్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు శ్రీరామ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ ఆధ్వర్యంలో కేసరపల్లిలో ఘనంగా రక్తదాన శిబిరం

## ప్రాణదాతలు కావాలని మనోజ్ కుమార్ పిలుపు.

**కేసరపల్లి, సెప్టెంబర్ 29 ( జనసముద్రం న్యూస్ )**

కృష్ణా జిల్లా, గన్నవరం మండలం ప్రధానమంత్రి నరేంద్రమోడీజీజన్మదినవేడుకలను పురస్కరించుకుని రాజా వాసిరెడ్డి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ , బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ , కృష్ణ జిల్లా బీజేపీ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ సహకారంతో గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో పంచాయితీ ఆఫీస్ నందు పిన్నమనేని హాస్పిటల్స్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో రాజా వాసిరెడ్డి మనోజ్ కుమార్ మాట్లాడుతూ రక్త దానం అంటే ప్రాణదానం, ప్రతి ఒక్కరురక్త దానం చేసి ప్రాణ దాత కావాలని



కోరారు, ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణ , కేసరపల్లి గ్రామా సర్పంచ్ కుమారి చేబ్రోలు లక్ష్మి మౌనిక , కేసరపల్లి గ్రామా నాయకులు బసవరాజు , వీర బాబు , కేసరపల్లి గ్రామా ఉప సర్పంచ్ చిన్ని, పిఆర్కె ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామ కృష్ణ , బీజేపీ జిల్లా ప్రధాన



కార్యదర్శిశేషుకుమార్ , గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య , కేసరపల్లి గ్రామ అధ్యక్షులు పలగాని బాల కృష్ణ , నిడదవోలు బీజేవైఎం అధ్యక్షులు మోర్త సాయి కుమార్ ,పిన్నమనేని హాస్పిటల్స్ డాక్టర్ కళ్యాణ్ కృష్ణ ,డాక్టర్జాస్మిన్ , బీజేపీ కార్యకర్తలు, కేసరపల్లి గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ అమలు చేస్తాం : యార్లగడ్డ

## విమానాశ్రయ నిర్వాసితుల కోసం ప్రత్యేక అధికారిని నియమించాలి

**గన్నవరం :నియోజకవర్గ జన సముద్రం న్యూస్**

గత ఎన్నికల్లో కూటమి పార్టీలు ప్రకటించిన ఎన్నికలహామీలైనసూపర్సిక్స్ పథకాలను, గన్నవరం నియోజకవర్గంలో తాను ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేసి తీరుతామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామంలో సోమవారం ఉదయం లైట్ హౌమ్ వైద్యశాలను యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఈ వైద్యశాలలో పేదలకు కేవలం పది రూపాయలు ఫీజుతో వైద్యం అందించడంతోపాటు, మందులు, రక్త పరీక్షల్లో 50% రాయితీ ఇస్తారని తెలిపారు. గత ఎన్నికల్లో తాను ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా మలవల్లి పారిశ్రామిక వాడను ఇప్పటికే పునరుద్ధరించామని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని త్వరలో ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు. పోలవరం ఏలూరు కాలువ అనుసంధానికి గతంలో టిడిపి ప్రభుత్వం రూ. 15.60 కోట్లు కేటాయించగా తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో నాయకులు కాంట్రాక్టర్లను పెద్ద మొత్తంలో కమిషన్లు కోరడంతో కాంట్రాక్టర్ పారిపోయాడని ఆరోపించారు. ప్రస్తుతం ఈ అనుసంధానానికి రూ.30 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లు యార్లగడ్డ వివరించారు.

ఈ రెండింటి అనుసంధానం వల్ల దాదాపు 80 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు.



గన్నవరం విమానాశ్రయం ఎదురుగా ఉన్న 12.50 ఎకరాల ప్రభుత్వ భూమిని కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం కోసం సిఆర్డిఏ కి బదిలీ చేశామని కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు. ట్రిబుల్ ఐటీ గచ్చిబౌలి శాఖను గన్నవరంలో ఏర్పాటు చేయించేందుకు తాను చేస్తున్న ప్రయత్నాలు ఓ కొలిక్కి వచ్చాయన్నారు. తాత్కాలికంగా మేధా టవర్స్ లో తరగతులు నిర్వహించేందుకు మంత్రి లోకేష్ ప్రత్యేక అనుమతులు ఇచ్చారని యార్లగడ్డ వివరించారు. పెద్ద ఆవుటపల్లిలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో సుమారు 85శాతం వరకు రహదారులపై గుంతలు మరమ్మత్తులు చేశామని మరో 15శాతం గుంతలు పూడ్చాల్సి ఉందన్నారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలో తాజాగా 240 మంది పారిశ్రామికవేత్తలకు పరిశ్రమలు ఏర్పాటు కోసం భూములు రిజిస్ట్రేషన్ చేశామని, మరో వందమందికి చేయాల్సి ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గన్నవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 8వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని, రాబోయే రెండు నెలలలో అశోక్ లేలాండ్ కంపెనీలో 1200 మందికి ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు యార్లగడ్డ భరోసా ఇచ్చారు. గన్నవరం మండలం, విజయవాడ రూరల్ మండలాన్ని విజయవాడ కార్పొరేషన్ లో విలీనం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గన్నవరం నియోజకవర్గం లోని బాపులపాడు, ఉంగుటూరు మండలాలనుసైతంవిజయవాడగ్రేటర్మున్సిపాలిటీ లో విలీనం చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొన్నారు. విమానాశ్రయ విస్తరణ కోసం భూములు ఇచ్చిన రైతులు, ఇళ్ళు కోల్పోయిన నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేసినట్లు యార్లగడ్డ తెలిపారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు యార్లగడ్డ తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో లైట్ హౌమ్ వ్యవస్థాపకులు ఎలీషా, నాయకులు కోటగిరి వరప్రసాద్, బోయపాటి మురళీకృష్ణ, అన్నే లక్ష్మణరావు, బసవపూర్ణయ్య, వెంకటరత్నం, యనమదల సతీష్, మేడేపల్లి రమ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం హరిత

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 29**



శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్, అధికారులు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా ఎం హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏఓ రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో జరిగాలి

## క్రీడాకారులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేసిన బచ్చలకూర శ్రీశైలం



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**

మండలం లోని తర్నికల్ గ్రామంలో సోమవారం తర్నికల్ ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది.. ఈ సందర్భంగా క్రీడాకారులకు మాజీ వార్డు సభ్యులు బచ్చలకూర శ్రీశైలం టీ-షర్టు బహుకరించారు. అలాగే క్రికెట్ కిట్లను దాత వర్గాల దేవయ్య గారెల సత్యం అందించారు.

ఈ సందర్భంగా ఆర్గనైజర్స్ తరపున మాట్లాడుతూ శ్రీశైలం , గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందడం కోసం ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.. గ్రామ యువకులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ,స్నేహపూర్వక వాతావరణం జరుపుకోవాలని ఆయన అన్నారు

# డిప్యూటీ సీఎం మల్లు.భట్టి విక్రమార్క గారిని కలిసిన ఇల్లూరు గ్రామ శాఖ

**జనసముద్రం న్యూస్ మధిర మధిర:**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఇల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు.పత్తెపరుపు సంగయ్య ,కోట రాకేష్ అధ్వర్యంలోతెలంగాణరాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు.భట్టి విక్రమార్కని కలిసిన ఇల్లూరు గ్రామ యువకులు

ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యకులు సంగయ్య గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి భట్టి గారి దృష్టికి తీసుక వెళ్ళారు..

ఈ కార్యక్రమంలో కోట.నగేష్,కటారపు.శివ,గద్దల.



వినయ్,గద్దల.కళ్యాణ్ పాల్గొన్నారు.

# చనిపోయిన ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు కేటాయింపు!



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**

మహబూబాబాద్ జిల్లా లో వచ్చే నెలలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంవత్సరం క్రితం మరణించిన వారికి సైతం విధులు కేటాయించి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని టీపిటిఎఫ్ మహబూబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బలాష్టి రమేష్, పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు.

ప్రతి ఎన్నికల సందర్భంలో ఉపాధ్యాయ సంఘాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు కేటాయించే సందర్భంలో ప్రత్యేక అవసరాలు గల ఉద్యోగులను, ఆరు నెలల్లోపు పదవి విరమణ పొందే వారిని, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారినిఎన్నికల విధులు మినయించాలని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి మార్పు రావడంలేదని మళ్లీ అదే పునరావృతం చేస్తున్నారన్నారు. దీనివల్ల రిటైర్ కాబోయే ఉపాధ్యాయులు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఎన్నికల విధులు నుండి మినాయించాలని కోరుతూ అధికారుల చుట్టూ తిరగవలసి వస్తుందని తెలిపారు.ఎన్నికల విధులు కేటాయించేటప్పుడు అధికారులు ఉద్యోగ, ఉపాధ్యాయుల తాజా సమాచారాన్ని తెప్పించుకోవడంలో కావచ్చు, సమాచారం ఇచ్చే వారి నిర్లక్ష్యం వల్ల కావచ్చు ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారు. ఇప్పటికైనా ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల విధులు కేటాయించాలని కోరారు.

ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని, ఆరు నెలల లోపు రిటైర్ అయ్యే వారిని ఎన్నికల విధుల నుండి మినహించాలని కోరుతూ టిపిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) అనిల్ కుమార్ కి, డిపిఓ హరి ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శులు రాచకొండ ఉపేందర్, టి రవీందర్, వీరస్వామి, సురేష్, ఏ వెంకట్రాం నరసయ్య, సుధాకర్, లక్ష్మణ్ రావు ఎల్లయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ “ఆది”





**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 29**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో శరన్నవరాత్రుల సందర్భంగా పలు మండపాలలో నెలకొల్పిన దుర్గ మాత అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.

# మానకోట జిల్లా పోలీస్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**




మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ వేడుకలలో హెూంగార్డు ఆఫీసర్స్, అన్ని పోలీస్ స్టేషన్స్ అధికారులు, సిబ్బంది, మహిళా ఉద్యోగులు, అధికారులు వారి కుటుంబసభ్యులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకేచోట చేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా సందడి చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ మరియు దసరా నవరాత్రుల సందర్భంగా ఉద్యోగులందరికీ బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మను అందంగా పేర్చిన వారికీ బహుమతులు అందచేశారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు, కృష్ణ కిషోర్, శ్రీనివాస్,సీఐలు, ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సానిపాయి గ్రామం అరుంధతి వాడ నూతన దేవాలయం లో సీతారాముల విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి





- సీతారాముల స్వాములవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు
- చమర్తిని ఘనంగా సన్మానించిన అరుంధతివాడ గ్రామస్తులులి
- చమర్తికి హారతులు పట్టిన మహిళలులి
- రాజంపేట నియోజకవర్గంలోప్రతి మండలం ప్రతి గ్రామాన్ని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తా

**రాజంపేట నియోజకవర్గం**
**సెప్టెంబర్ 29 జన సముద్రం న్యూస్.**

P4 పథకంతో పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దుదాం

కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలను పింఛన్లు, మెగా డీఎస్సీ, ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పలుపథకాలనుపేదలకుమన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చెప్పినట్లే ఆరు పథకాలను అమలు చేశారు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపినరాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

# వైభవంగా గ్రామోత్సవం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 29:**

ఒంటిమిట్టలో వెలసిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం ఆర్యవైశ్యుల సభ్యుల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు మూలా నక్షత్రం వృశ్చిక లగ్నం లో బిందె సేవ కార్యక్రమం ఆర్యవైశ్య సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు





# రాష్ట్ర బీసీ సంక్షేమ భవనం నందు విధులు చేపట్టిన కొమెర దుర్గారావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 29:**

విజయవాడ లోని బీసీ సంక్షేమ భవనం నందు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ గా సోమవారం తన యొక్క విధులను, కర్తవ్యాలను చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎక్సైజ్ వారు నాగిరెడ్డి గూడెంలో దాడులు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 29**

,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత ,మేడం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది సంయుక్తంగా కలిసి నాగిరెడ్డిగూడెం గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా , పాత నాటు సారాయి కేసులలో నిందితులుగా ఉన్న వాడిత్య కోట్లు, వాడిత్య సీత, మరియు వడిత్య చిలకమ్మ మొత్తం ముగ్గురును 129 బింస్ చట్టం ప్రకారం మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తహసీల్దార్ చింతలపూడి వారి ఎదుట హాజరు పరచగా , తహసీల్దార్ వారు బైండ్ ఓవర్ బాండ్ విధించినారు!





అలాగే చింతలపూడి మండలం మరియు టి.నర్సాపురం మండలాల లోని రెండు బ్రాందీ షాపులను ఆకస్మిక తనిఖీలు జరిపి తగు సూచనలు జారీ చేసినారు!

ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు సి .ఐ. భోగేశ్వర రావు , ఇస్టఫ్ ఎస్.ఐ. ఎండీ.ఆరిఫ్ , ఏలూరు స్టేషన్ ఎస్.ఐ , భీమడోలు స్టేషన్ ఎస్.ఐ. మరియు స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

# గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పాదం కృష్ణ

## ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమానుగు రవికుమార్



**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**

గ్రీన్ అండ్ బ్యూటీఫికేషన్ ప్రమాణ స్వీకారానికి హాజరైన శ్రీ గడ్డమనుగు రవికుమార్ మరియు పోలవరం నియోజకవర్గ జనసేన నాయకులు పాల్గొని పాదం కృష్ణ కి శుభాకాంక్షలు తెలియపరిచినారు

# మ్యాజిక్ డ్రైన్లు నిర్మాణానికి భూమి పూజ.



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**
**ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల ప్రతినిధి.**

గోపాలపురం గ్రామాలలో మౌలిక వసతులు కల్పనే ధ్యేయం ముందుకు నడుస్తున్న, కూటమి ప్రభుత్వం .ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో మండలంలోని రాజుపాలెం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కాబడిన ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి సోమవారం ఉదయం భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన రాజుపాలెం సర్పంచ్ దేవరపల్లి నర్సమ్మ దేవి రాయుడు బాబు, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు దేవరపల్లి వీరస్వామి చౌదరి,ఉప సర్పంచ్ మానికల వేములయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి హేమంత్,మాజీ సర్పంచ్ మణికాల బుల్లియ్య ,క్లస్టర్ ఇంచార్జ్ మనుబోలు యేసు రాజు,స్తానిక పంచాయతీ కార్యదర్శి, ఎన్ ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అమరావతి బోటింగ్ క్లబ్ కు జలక్రీడలో ఉత్తమ ఇన్ బౌండ్ అడ్వెంచర్ టూర్ ఆపరేటర్ అవార్డు కైవసం

**30-09-2025:జన సముద్రం న్యూస్**
**విజయవాడ ప్రతినిధి, ఎన్టీఆర్ జిల్లా , విజయవాడ**

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల సందర్భంగా,

అమరావతి బోటింగ్ క్లబ్ ఆంధ్రప్రదేశ్‌లోని జల క్రీడలలో ఉత్తమ ఇన్‌బౌండ్ అడ్వెంచర్ టూర్ ఆపరేటర్‌గా అవార్డును గెలుచుకుంది. వార్షిక ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఈ అవార్డును నామినేట్ చేసింది. పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ మరియు ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్, ఏపీటీడీసీ చైర్మన్ ఎన్.బాలాజీ, పర్యాటక ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ ఐ.ఏ.ఎస్, ఎం. డి ఏ.పీ.టీ.డీ.సీ ఆమ్రపాలి ఐఏఎస్ సమక్షంలో ఏ బి సి – ది అమరావతి బోటింగ్ క్లబ్ సీ.ఈ.ఓ డాక్టర్ తరుణ్ కాకానికి ఈ అవార్డును




అందజేసింది. ఈ సందర్భంగా డాక్టర్ తరుణ్ కాకాని మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకాన్ని ప్రోత్సహించినందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరియు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. తన సంస్థ గత 8 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తోందని, 2019లో ఒడిశాకు, తరువాత 2024లో తెలంగాణ రాష్ట్రానికి తన కార్యకలాపాలను విస్తరించిందని ఆయన అన్నారు.

జల క్రీడల కార్యకలాపాలలో ఉత్తమ భద్రతా ప్రమాణాలను పాటించినందుకు ఏ బి సి కి ఐ ఎస్ ఓ 9001:2015 సర్టిఫికేట్ కూడా లభించిందని మరియు 2022లో ఇండియా టూరిజం అడ్వెంచర్ టూర్ ఆపరేటర్‌గా గుర్తింపు పొందిందని ఆయన చెప్పారు.ఏబీసీ రెస్క్యూ బోట్లను అందించింది మరియు అగ్నిమాపక మరియు రెస్క్యూ విభాగాలకు శిక్షణలను నిర్వహించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత రంగంలో, ఏబీసీ వరదల సమయంలో రెస్క్యూ ప్రయోజనం కోసం తన పడవలను అందించింది, బుడమేరు వరదల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందించింది మరియు పి.4 దత్తత కార్యక్రమంలో భాగంగా కొన్ని కుటుంబాలను దత్తత తీసుకుంది. ఏ.పీలో పర్యాటక రంగంలో కొత్త పెట్టుబడి కోసం వారు ఎం. ఓ. యూ పై సంతకం చేశారు.

# గుడివాడ పట్టణంలో వైభవోపేతంగా జరుగుతున్న... శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- శ్రీ సరస్వతి అమ్మవారిని దర్శించుకుని... పట్టు వస్త్రాలు సమర్పించి...ఎమ్మెల్యే
- చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయిస్తూ...ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే రాము
- జగన్మాత ఆశీస్సులతో ప్రజలందరూ....సుఖ సంతోషాలతో జీవించాలి
- అమ్మలు గన్న అమ్మ శ్రీ జగన్మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా జీవించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు.
- గుడివాడ పట్టణంలో వైభవోపేతంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఉదయం పాల్గొన్నారు.
- మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి ఎమ్మెల్యే రాము విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.29.**

ముందుగా బంటుమిల్లి రోడ్డులోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో వేడుకల్లో పాల్గొనందుకు వచ్చిన ఎమ్మెల్యేకు.... దేవాదాయ శాఖ అధికారులు, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి పట్టు వస్త్రాలను శిరస్సుపై ఉంచుకొని ప్రదక్షిణలు చేసిన ఎమ్మెల్యే రాము... వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు.

అనంతరం తీర్థ ప్రసాదాలు అందుకున్న ఎమ్మెల్యే రాముకు... వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. మూల నక్షత్రం పర్వదినం సందర్భంగా దేవస్థాన మండపంలో జరుగుతున్న సామూహిక అక్షరాభ్యాస వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పలువురు చిన్నారులను ఒళ్ళో కూర్చోబెట్టుకొని అక్షరాలు రాయిస్తూ అక్షరాభ్యాసం చేయించారు.

ఈ సందర్భంగా చిన్నారులకు నోట్ పుస్తకాలు అందించిన, ఎమ్మెల్యే రాము వారికి ఆశీస్సులు అందిస్తూ దీవించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఎంతో వైభవంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవవేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆశీస్సులతో కూటమి ప్రభుత్వానికి, ప్రజలందరికీ సకల విజయాలు కలగాలని ఆయన ప్రార్థించారు. ప్రజలందరి పైన అమ్మవారు చల్లని ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు.

అనంతరం జగన్నాధపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారు అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే.... అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం, లీలామహల్ రోడ్డు శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానం, ధనియాల పేట భక్త బృందం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.... అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు



చేకూరు జగన్మోహన్రావు, శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ఈవో కందుల గోపాలరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ పట్టపు చిన్న, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన కమిటీ చైర్మన్ జవ్వాజి గంగరాజు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ లింగం చిట్టిబాబు, శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానం కమిటీ చైర్మన్ హరిబాబు, ఈవో గంగు శిరీష,టిడిపి నాయకులు నిమ్మగడ్డ సత్యసాయి, గోకవరపు సునీల్,మజ్జాడి నాగరాజు, గడ్డం ప్రకాష్ దాస్, అల్లాడ శ్రీనివాస్, జనసేన నాయకులు వేమూరి త్రినాథ్, కోసూరు ఆంజనేయులు, దేవాలయాల ధర్మకర్తల కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు, దేవదాయ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలి : కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి

**జనసముద్రంన్యూస్, దుర్గి, సెప్టెంబర్ 29 :**

ప్రతి నెల చివరి రోజున పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలని, పి జి ఆర్ ఎస్ లో సమస్యల పై ఇచ్చే అర్జీలకు రసీదులు ఇచ్చే విధంగా చూడాలని కోరుతూ దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ సోమవారం దుర్గి తహశీల్దార్ కార్యాలయం నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తహశీల్దార్ కరుణ్ కుమార్ కు అర్జీ అందజేశారు.

ఈ సందర్భంగా ప్రసాద్ ఆయనతో మాట్లాడుతూ దుర్గి మండలంలో పౌర హక్కుల దినోత్సవం జరగటం లేదని, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, గతంలో పల్నాడు జిల్లా కలెక్టర్, డిఆర్ఓ పల్నాడు జిల్లాలో ఉన్న అందరి తహశీల్దార్ లకు పౌర హక్కుల దినోత్సవం జరపాలని సర్క్యులర్ పంపించినప్పటికీ అది అమలు జరగటం లేదని, పల్నాడు జిల్లాలోని కొన్ని మండలాలలో మాత్రమే తహశీల్దార్ లు పౌర



హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నారని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన పౌర హక్కుల చట్టాలపై, అలాగే 1989 ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై గ్రామాలలోని ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల పై ఉందని,పౌర హక్కుల పై చట్టాల పై అవగాహన లేకపోవడం వల్లనే నేటికీ సమాజంలో ఎస్సీ, ఎస్టీలు,మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, ఎస్సీ ఎస్టీల భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని, వీటిని అరికట్టవలసిన బాధ్యత అధికారుల పై ఉందని పౌరుహక్కుల దినోత్సవం జరిపే ఒకరోజు ముందు గ్రామాలలో దండోరా వేయించి ప్రజలందరికీ తెలిసే విధంగా చూడాలని ఈ కార్యక్రమానికి మండల స్థాయిలో ఉన్నటువంటి అన్ని శాఖ అధికారులు హాజరైయ్యేలా చూడాలని, ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులను కూడా ఇన్వాల్వ్ చేయాలని, వారిని కూడా ఆహ్వానించాలని,పి జి ఆర్ ఎస్ లో సమస్యలపై ప్రజలు ఇచ్చే అర్జీలకు రసీదులు ఇవ్వటం లేదని ఇచ్చే విధంగా చూడాలని ఆయనను కోరారు. ఈ విషయాల పైగా ర తహశీల్దార్ కరుణ్ కుమార్ సానుకూలంగా స్పందించి సోమవారం నుండే పౌరహక్కుల దినోత్సవం జరుపుతామని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తహశీల్దార్ తెలిపారని అన్నారు.

RNI:APTEL/2021/16151

జనసముద్రం న్యూస్

జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం

Telugu Daily

Janasamudram News జన సముద్రం న్యూస్

విలేఖరులు కావలెను

జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..

www.janasamudram.com

www.epaper.janasamudram.com

సంప్రదించండి..9494184136

## శ్రీసరస్వతి దేవి అలంకారంలో వాసవి మాత




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 29:**
ఒంటిమిట్ట అమ్మవారి శాలలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఎనిమిదో రోజు సోమవారం శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. అమ్మవారి శాలలో పూలతో విద్యుత్ దీపాల అలంకరణతో శోబాయమనంగా అమ్మవారిని ముస్తాబ్ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు కమిటీ మెంబర్లు ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. రాత్రి 9 గంటలకు మంత్రపుష్పం దశ హారతులతో మంగళహారతి తీర్థ ప్రసాదాల వినియోగం జరిగింది.

## రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వటమే కూటమి ప్రభుత్వం ధ్యేయం.



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**
రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని గోపాలపురం ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజు అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ప్రత్యేక కృషితో గోపాలపురం ఏఎంసి పరిధిలో గల ద్వారకాతిరుమల నిమ్మకాయల మార్కెట్ యార్డ్ ని, అన్ని రకాల రైతు ఉత్పత్తులు అమ్ముకునే విధంగా తయారు చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు,సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత, జడ్పిటిసి శామ్యూల్, జి .కొత్తపల్లిసొసైటీ చైర్మన్ రేగంటి రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు మోగతడకల ఓం ప్రకాష్, మండల ఐటీడీపీ ఏపూరి కిషోర్ నిమ్మకాయల వర్తక సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ధర్మవరం గ్రామంలోని అంబేద్కర్ వీధిలో కరెంటు స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేయాలి : వడ్డే మధుసూదన్ రావు



**జనసముద్రం న్యూస్, దుర్గి మండలం, సెప్టెంబర్ 29 :**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ధర్మవరం గ్రామం మసీదు ఎదుర్ బజార్ లో గల అంబేద్కర్ కాలనీ వీధిలో కరెంటు స్తంభాలు లేవు, లైట్లు లేవు. దీంతో ఈ కాలనీ వాళ్లు రాత్రి వేళల్లో బయటకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ బజారుకి ఇరువైపులా నిర్మానుషంగా ఉండటం వల్ల ఆ ప్రాంతం నుండి విష సర్పములు, విషపు పురుగులు ఎక్కువగా సంచరిస్తున్నాయి. ఈ వీధిలో కరెంట్ లేని రాత్రి సమయాల్లో బయట తిరగాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషసర్పముల వలన ఎప్పుడు ఏమి జరుగుతుందో అని కాలనీ వాసులు భయం భయంగా గడుపుతున్నారు. కావున తమరు దయవుంచి అంబేద్కర్ కాలనీ బజార్లో ఇరువైపులా కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసి లైట్లు వెలిగేలా చేయాలని, ఆ వీధిలో చంచరిస్తున్న పాములు, విష పురుగులు బారి నుంచి కాపాడాలని ధర్మవరం సచివాలయంలోని పంచాయతీ సెక్రటరీ వారిని దళిత బహుజన ఫ్రంట్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు వడ్డే మధుసూదన్ రావు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## మాతా అన్నపూర్ణేశ్వరి ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం
## అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న జున్నా శ్రీనివాసరెడ్డి దంపతులు



**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 29,:**
దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకొని మాచర్ల పట్టణంలోని శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి పంచాయిత క్షేత్రంలో శనివారం స్థానిక న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి ధర్మపత్ని పద్మావతి ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాబ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు సరస్వతి దేవి విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం చిన్నారులకు నోట్ పుస్తకములు, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు, అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పాల్వాయి భాస్కర్, చిన్ని సత్యనారాయణ,వీర్నాల నాగేశ్వరరావు రాచమడుగు వెంకటేశ్వర్లు,పందిరి బాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్: బిక్కవోలు, సెప్టెంబర్ 29**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బీక్కవోలు మండలంలోని అన్ని గ్రామాల్లో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ఈరోజు విశేషంగా నిర్వహించబడింది. జీఎస్టీ తగ్గుదల వల్ల వివిధ రంగాల్లో ప్రజలకు కలిగే ప్రయోజనాలను తెలియజేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని ఎంపీడీవో వి.శ్రీనివాస్ తెలియజేశారు.
ఈ సందర్భంగాగ్రామాల్లో సమావేశాలు, డోర్ టు డోర్ క్యాంపెయిన్లు నిర్వహించి ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. బిక్కవోలు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బిక్కవోలు ఎంపీడీవో జి శ్రీనివాస్, పరిపాలనాధికారి వి ఎన్ ప్రసాద్ , డిప్యూటీ ఎంపీడీవో ఎం జాన్ మిల్టన్ , సచివాలయ సిబ్బంది, ఏపీఎం, వివోఏలుపాల్గొన్నారు. ప్రజలకు కరపత్రాల పంపిణీతో పాటు ప్రత్యక్షంగా వివరించడం ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు..

## శ్రీ సరస్వతీ దేవి గా శ్రీ కుంకుళ్ళమ్మ,

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్ళమ్మ దసరా నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ కుంకుళ్ళమ్మ అమ్మవారు ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. శ్వేత పద్మాన్ని ఆసనముగా అధిష్టించి, వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి,సరస్వతి దేవి అలంకరించారు.తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారు. మూలా నక్షత్రం సందర్భంగా ఆలయంలోని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బైరవ స్వామి మాట్లాడుతూ అభయ ముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను దూరం చేస్తుంది. త్రిశక్తి రూపంలో సరస్వతి మూడో శక్తి రూపం.సంగీత సాహిత్యాలకు అధిష్టాన దేవత. ఈ తల్లిని ఆరాధించడం వల్ల బుద్ధి వికాసం విద్యా లాభం కలుగుతాయి అని ఆయన భక్తులకు వివరించారు. అధిక సంఖ్యలో భక్తులు, భవానీలు గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## .ప్రమాదాలు చోటు చేసుకున్న స్పీడ్ బ్రేకర్లు చేయడం పట్టదా.

**- .ప్రజా వేదికలో గ్రామస్తులు ,మాజీ జడ్పిటిసి వినతి.**
**-.శీగల పల్లి -కళ్యాణదుర్గం వరకు రోడ్డుకు వేపగా పెరిగిన కంపచెట్లు తొలగించండి.**
**- .మూడుచోట్ల సోలార్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలి.**
**- ఆర్ అండ్ బి, అధికారులకు ఈ సమస్యలుపై పరిష్కారానికి సిఫార చేస్తా. తాసిల్దార్....**



**కుందుర్పి, సెప్టెంబర్ 29 జనసముద్రం న్యూస్ :**
మండల కేంద్రమైన కుందుర్పిలో పెట్రోల్ బంకు, కెనరా బ్యాంకు, కేజీబీవీ విద్యాలయం,లు మూడు ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు వ్యక్తులు మృతి చెందారు. ఈ క్రమంలోనే ఆర్, అండ్ బి అధికారులు ప్రమాదాలు చోటు చేసుకున్న నివారించాలని పలుమార్లు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన, పత్రికలలో వార్తలు ప్రచురితమైన స్పందించడం కానీ పట్టించు కోవడం పట్టదా అని మాజీ జెడ్పిటిసి, ఎన్, రాజగోపాల్, ఆ గ్రామస్తులు ,సూటిగా ఆ శాఖ అధికారులను ప్రశ్నించారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో కుందుర్పి గ్రామస్తులు, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్ తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కుందుర్పి మండలంలోని శీగలపల్లి సరిహద్దు నుంచి కుందుర్పి మీదుగా కళ్యాణదుర్గం వరకు ఆర్ ,అండ్ బి, ప్రధాన రహదారికి ఇరువైపులా కంపచెట్లు వేపుగా పెరిగాయి. తద్వారా ప్రజలు, ద్విచక్ర వాహనాలు ,బస్సు డ్రైవర్లు ప్రజలు, ఇక్కట్లు పడుతున్నారు అన్నారు. కుందుర్పిలో కేజీబీవీ విద్యాలయం, పెట్రోల్ బంకు, కెనరా బ్యాంక్, సమీప ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లును ఇకనైనా ఆర్, బి అధికారులు వేయాలని కోరారు.
తద్వారా ఈ మూడు ప్రాంతాల్లో సోలార్ సిగ్నల్ లైట్లు అమర్చాలని అధికారులును డిమాండ్ చేశారు.
పెట్రోల్ బంకు, కేజీబీ విద్యాలయం, కెనరా బ్యాంకు,లు వద్ద గతంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోగా ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు. ప్రస్తుతం వైసీపీ జడ్పిటిసి రాధాస్వామి ,వైసీపీ కార్యకర్త, ఎస్ఎంసి, చైర్మన్ ,ఉప్పర, రాజు ద్విచక్ర వాహనంలో వెళు తుండగా, ట్రాక్టర్ వాహనం ఢీ కొట్టి జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజు మృతి చెందిన ఘటన ఇందుకు తార్కణంగా చెప్పవచ్చు అన్నారు. ఇదే సమస్యను జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్ డే లో ఇదే గ్రామ వాసి ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కరించకుండా క్లోజ్ చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారని
సమాచారం తెలిసింది. కానీ బాధ్యతలు సమస్య పరిష్కరించకుండనే క్లోజ్ ఎలా చేస్తారని సంతకం చేయడానికి నిరాకరించారు. ఈ సమస్యను ఆర్ ,అండ్ బి, ఇంజనీర్ అధికారులు దృష్టికి తీసుకెళ్లే సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని తాసిల్దార్ డి, ఓబులేష్ తెలపగ వారు వెనతిరిగారు. ఇప్పటికైనా జిల్లా ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు, సోలార్ సిగ్నల్ లైట్లు, రోడ్డుకి ఇరువైపులా పెరిగిన కంపచెట్లను తొలగించేలా నివారణ చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంత ఉంది.

## వైద్యుల సమ్మె - సేవలు నిలిపివేత

**- బిక్కవోలు, కొంకుదురు పీ హెచ్ సిలలో వైద్య సేవలు బంద్**
**- ఎమర్జెన్సీ కేసులుకు మాత్రం సేవలందిస్తున్న వైద్యులు**

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, సెప్టెంబర్:29**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం :-ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్స్ అసోసియేషన్ (ఏపీపీ హెచ్ సి డి ఏ ) పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పీహెచ్ సి వైద్యులు 26వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోవడంతో, వైద్యులు కీలక ఆరోగ్య సేవలను నిలిపివేయనున్నట్టు ప్రకటించారు.
ఈ సమ్మెలో భాగంగా 26న ఆన్లైన్ రిపోర్టింగ్ సేవలు బంద్27న స్వచ్ఛనారి కార్యక్రమం 104 సంచార చికిత్స సేవలు బంద్28న అధికారిక వాట్సఅప్ గ్రూప్ బహిష్కరణ
29న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపి సేవలు బంద్30న జిల్లా కేంద్రాల్లో కార్యక్రమాలు
అక్టోబర్ 1న జిల్లా కేంద్రాల్లో నిరసన & ర్యాలీ ప్రదర్శనలు అక్టోబర్ 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వైద్యాధికారులు రాష్ట్ర నడిబొడ్డు విజయవాడలో నిరసన,నాయకుల నిర్వధిక నిరాహార దీక్షలు ఉంటాయని తెలిపారు.డాక్టర్ల తమ డిమాండ్లు జీవో 99 ద్వారా కోట విధించిన ఇన్ సర్వీస్ పీజీ కోట పునరుద్ధరణ, సమయ నిర్ధారతమైన ప్రమోషన్స్,104 సంచార చికిత్స అలవెన్స్, నోషనల్ ఇన్క్రిమెంట్ అని తెలిపారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తమ పీ హెచ్ సి పరిధిలో గల ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ,ప్రజల ఆరోగ్య భద్రతకు నష్టమే కలిగించాలన్న ఉద్దేశ్యం తమకులేదని స్పష్టం చేశారు, ఎమర్జెన్సీ కేసులకు మాత్రం సేవలుఅందిస్తున్నామనితెలిపారు.
అయితే తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు వేరే మార్గం లేక సమ్మెకుదిగుతున్నామని,ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నందుకు
దయచేసి క్షమించాలని,ప్రజాసేవలో ఉన్న వైద్యుల భవిష్యత్తు కోసం ప్రజల అండదండలు కావాలని కోరారు.

## ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షులు తిరుమెల్లి. రామారావు మహా జన సభ సమావేశం



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 29**
ఈ కార్యక్రమంలో 2024 2025 సంవత్సరం కాలం జమా ఖర్చులు వాటి వివరాలు భవిష్యత్తులో సొసైటీ కి ఆదాయ వనరులు సమకూర్చే విధంగా పనిచేస్తామని అలాగే రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయడంలో డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు వీరాంజనేయులు కి 9 కోట్లతో ప్రతిపాదన పంపినట్లు రెండు మూడు నెలల్లో చేస్తారని హామీ ఇచ్చారు .రైతులకు రుణాలు అందిస్తామని అలాగే మా సొసైటీకి సూపర్ మార్కెట్, పామాయిల్ వే బ్రిడ్జి, పెట్రోల్ బంక్, ఏర్పాటు చేయాలని సంఘ సభ్యులు మరియు శాసనసభ్యులు సొంగా . రోషన్ కుమార్ ఆదేశాల మేరకు సమ్మిటవారి గూడెంలో పంట పొలాలకు పురుగుమందులు పిచికారి చేసే డ్రోన్ యంత్రాన్ని సబ్సిడీ ద్వారా అందించడం జరిగిందని సొసైటీ చైర్మన్ రామారావు అన్నారు. భవిష్యత్తులో రైతులకు అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి తోడ్పడతామని హామీ ఇచ్చారు. సొసైటీ సెక్రటరీ బాలకృష్ణ మాట్లాడుతూ సంఘ ఆర్థిక లావాదేవీలు, జమా ఖర్చులు వాటి గురించి వివరించారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నందిపాం . నాగేశ్వరరావు, చిక్కాల . శ్రీనివాసరావు మాజీ సొసైటీ మాజీ చైర్మన్ నలమాటి . రామకృష్ణ, మాజీ సర్పంచ్ చిట్లూరి . ధర్మరాజు చింతలపూడి టౌన్ ప్రెసిడెంట్ తాటి . అప్పారావు , ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నెంబర్ కొండ్రు దేవా , సొసైటీ మాజీ డైరెక్టర్ బోడ . భూషణం ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం అని మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం : యాగంటి మల్లిఖార్జునరావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 29**
ఎన్నికలకు ముందు మాట ఇచ్చిన ప్రకారం విద్యుత్ ఛార్జీలు తగ్గించి మాట నిలబెట్టుకున్నారు మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు మరియు పవన్ కళ్యాణ్. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న గత ఐదు సంవత్సరాలలో విద్యుత్ వ్యవస్థని భ్రష్టు పట్టించి, నష్టాల్లోకి నెట్టారు అని, వారి స్వలాభం కొరకు ఎక్కువ రేటుకు ప్రైవేట్ రంగ సంస్థల నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజల మీద భారీ ఎత్తున చార్జీలు వసూలు చేశారని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని ప్రక్షాళన చేసి శిధిలా వ్యవస్థలో ఉన్న విద్యుత్తు లైన్లు మొత్తం కొత్త లైన్లు వేసి, లో వోల్టేజ్ ప్రాంతాలలో కొత్త సబ్స్టేషన్లు నిర్మాణాలు చేపట్టి విద్యుత్ సరఫరా నష్టాన్ని తగ్గించటం జరిగిందని మరియు తక్కువ రేటుకే విద్యుత్ కొనుగోలు చేయడం ద్వారా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఉన్న పరిపాలన అనుభవం తో విద్యుత్ శాఖని గాడిని పెట్టడంతో దాదాపు 1,000 కోట్లు ఆదా అయిందని ఆ వెయ్యి కోట్లు రేపు నవంబర్ నెల నుంచి వినియోగదారులకు ప్రతి యూనిట్ పై 13 పైసలు తగ్గించి ప్రజలకు మేలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. త్వరలోనే రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుని పూర్తి చేస్తామని, రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని, సాగునీటితో పాటు మరియు వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని ఆ విద్యుత్తు ద్వారా రాబోయే రోజుల్లో విద్యుత్తు రేట్లు భారీగా తగ్గుతాయని ఆశాజనకం వ్యక్తం చేశారు. రైతులకు నిరంతరం తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ రైతుల పక్షపాతి ఈ కూటమి ప్రభుత్వమని వెల్లడించారు. గత ఐదు సంవత్సరాల జగన్ రెడ్డి ప్రభుత్వంలో ట్రూ అప్ అంటూ కరెంట్ చార్జీలు పెరగడమే చూసాం అని, ఒకటి రెండు




సార్లు కాదు ఏకంగా 11 సార్లు విద్యుత్ చార్జీలు పెంచింది వైసిపి పార్టీ అని కానీ తొలిసారిగా కరెంటు చార్జీలు తగ్గడం చూస్తున్నాం అని, అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యం అయిందని వెల్లడించారు. ఒకప్పుడు అప్పుల్లో కూరుకుపోయిన విద్యుత్ రంగం,ఇప్పుడు దేశంలోనే అత్యంత సమర్థవంతమైన విద్యుత్ రంగంగా అభివృద్ధి అయిందని, ఇది సాధ్యమైంది సమర్థవంతమైన పాలనతోనే..
నిజాయితీతో కూడిన నిర్వహణ వల్లే అని
గత ప్రభుత్వం వేసిన ట్రూ-అప్ ఛార్జీల వల్ల వసూలైన 40 పైసా యూనిట్‌లో 13 పైసాను తిరిగి చెల్లించడం అనేది చరిత్ర అని యాగంటి మల్లిఖార్జునరావు పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 2014లో లోటు విద్యుత్ నుంచి 2019 నాటికి మిగులు విద్యుత్ సాధించినది తెలుగుదేశం పార్టీ అని, కానీ 2019 వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చాక విద్యుత్ అవసరాలు తీర్చలేక మళ్లీ లోటులోకి వెళ్లింది అని వైసీపీ హయాంలో ప్రజలపై రూ.18 వేల కోట్ల భారం మోపారని రూ.లక్షా 25 వేల కోట్ల వరకు విద్యుత్ వ్యవస్థకు నష్టం చేకూర్చారనీ కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంస్కరణలు తెచ్చి విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టింది అని వెల్లడించారు.
ఆంధ్రప్రదేశ్ చరిత్రలో చారిత్రక ఘట్టం అని1999 విద్యుత్ సంస్కరణల తర్వాత... వినియోగదారులకు తొలిసారిగా విద్యుత్ చార్జీలు తిరిగి చెల్లింపు,
ఇది ప్రజలకు మేలు చేసే కూటమి ప్రభుత్వం పాలనకు నిదర్శనం అని వెల్లడించారు.
విద్యుత్ వినియోగదారులకు రూ. 923 కోట్లు తిరిగి పంపిణీ అని, ఈ డబ్బు నేరుగా ప్రజలకే చేరుతుంది అని, ప్రజల పక్షాన నిలబడే ప్రభుత్వం అని
మార్పు అంటే ఇది అని, అప్పుల ఊబిలో కూరుకుపోయిన విద్యుత్ రంగం నుంచి నేడు దేశంలోనే అత్యంత సమర్థవంతమైన విద్యుత్ రంగంగా రూపాంతరం చెందిందని ప్రభుత్వ సామర్థ్యం సమర్థవంతమైన పాలన, నిజాయితీతో కూడిన నిర్వహణ వల్లే ఇది సాధ్యమైంది అని గత ప్రభుత్వం వేసిన ట్రూ అప్ ఛార్జీల వల్ల 40 పైసలకి పైగా వసూలులో కొంత భాగాన్ని (13 పైసలు) తిరిగి చెల్లించడం ప్రజల విజయం అని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జున రావు వెల్లడించారు.

## సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొంది డిఎస్సీ ద్వారా స్కూల్ అసిస్టెంట్,

## ఎస్జీటీలుగా ఉద్యోగాలు వచ్చినవారిని అభినదించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్...

**రాయచోటి,జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ నియామకంలో అన్నమయ్య జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొంది మెగా డిఎస్సీ ద్వారా స్కూల్ అసిస్టెంట్ మరియు ఎస్జీటీలుగా నియామక పత్రాలు పొందిన వారిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

. ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులుగా నియామకం అవ్వడం వారు చేసిన కష్టానికి ఫలితం అని అంతేకాకుండా ఒక బాధ్యత అని విద్యార్థిని విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని వారికి సూచించారు. స్కూల్ అసిస్టెంట్ గా నియామకమైన సజ్జద్ మహమ్మద్, ఎస్ జి టి గా నియామకమైన శివాజీ లకు మెగా డీఎస్సీ నియామక పత్రాలు అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లుగా మరియు ఆరుగురు ఎస్జీటీలుగా నియామకం అయ్యారని పేర్కొన్నారు.



## ప్రజలకు అండగా ప్రజల్లో మనిషిగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి

## మంత్రిని కలిసేందుకు అత్యధిక సంఖ్యలో వచ్చిన అధికారులు కార్యకర్తలు, ప్రజలు.



**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**

సోమవారం రోజు మధ్యాహ్నం రాయచోటి పట్టణంలోనే మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి, వారిని ప్రత్యక్షంగా కలుసుకున్నారు.

మంత్రిని కలిసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు క్యాంప్ కార్యాలయానికి హాజరై తమ సమస్యలను విన్నవించారు.

ప్రతి ఒక్కరి సమస్యను ఓపికతో విన్న మంత్రి గారు, వాటి పరిష్కారానికి తగిన సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ప్రజల్లో విశ్వాసం కలిగేలా, సానుకూల రాజకీయానికి ప్రతిబింబంగా ఈ కార్యక్రమం నిలిచింది..

ఈ సందర్భంగా కొంతమంది మంత్రి గారిని దృశ్యాలవ,పుష్పగుచ్చంతోఘనంగా సన్మానించారు..




## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన పంచాయతీ కార్యదర్శి సుధాకర్

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 29:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు ఆన్లైన్ బయోమెట్రిక్ ద్వారా సోమవారం ఒంటిమిట్ట గ్రామంలో మాడ వీధి దిగువ వీధి హరిజనవాడ జండా మాను వీధి పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఇంటింటా తిరుగుతూ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్యులు కూటమి వప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం అయినది ఈ కార్యక్రమంలో డీలర్ వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు

మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగును ప్రజలందరూ కూడా అందుబాటులో ఉండవలసిందిగా కోరడమైనది





## జెన్యూన్ సెల్ పాయింట్ షోరూం ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**

సోమవారం రోజు మధ్యాహ్నం పట్టణంలోనే రవి హాల్ దగ్గర చిత్తూరు మున్నా నూతనంగా ఏర్పాటు చేసుకున్న జెన్యూన్ మొబైల్ షోరూమ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి షోరూమ్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## సుగవాసి సాయి మిథిల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన సుగవాసి, టీడీపీ అభిమానులు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**

సోమవారం సాయంత్రం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పెద్ద కుమారుడు సుగవాసి సాయి మిథిల్ జన్మదిన వేడుకలను వారి తండ్రి ప్రసాద్ బాబు సమక్షంలో సుగవాసి అభిమానులు మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు మధ్యలో భారీ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు అభిమానులు, కార్యకర్తలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు



కార్యకర్తలుసుగవాసిఅభిమానులుభారీఎత్తునపాల్గొన్నారు.

## శ్రీ కండిగలమ్మ ఆలయంలో భారీ అన్న సమారాధన.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలంలోని గుండుగొలనుకుంట గ్రామ శివారు లో కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమై విరాజల్లుతున్న శ్రీ శ్రీ శ్రీ కండిగలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ కండిగలమ్మ అమ్మవారి ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు.ధర్మకర్త చిలుకూరి ధర్మారావు ఆధ్వర్యంలో వైభవ వేతముగా ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధ కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ గ్రామాలలో నుండి వచ్చిన 2500 మంది పైనే భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## లక్కిరెడ్డిపల్లి వద్ద విద్యుత్ ఘూతానికి పశ్చిమబెంగాల్ యువకుడు మృతి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**

విద్యుత్తు లైనుకు మరమ్మతు చేస్తుండగా కరెంట్ షాక్ కొట్టి, పచ్చిమబెంగాల్ రాష్ట్రం యువకుడు మృత్యువాత పడ్డాడు. సోమవారం వెలుగు చూసిన ఘటనపై రాయచోటి ఏఎస్పై గోపి నాయక్ తెలిపిన వివరాలు.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం పూర్వబర్ధమాన్ జిల్లా, రామగోపాల్ పూర్ కు చెందిన ధనంజయ్ బాగ్ది కొడుకు సంజయ్ బాగ్ది(32), అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లి వద్ద ఓలైన్ మెన్ కు సహాయకుడిగా పనిచేస్తూ లైన్ మీద కరెంటు షాక్ కొట్టి చనిపోయాడు.



## స్మార్ట్ రేషన్ కార్డుల విషయం లో బయట వ్యక్తులకు ఎటువంటి రుసుము చెల్లించి మోసపోవద్దు : తహసిల్దార్



**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 29:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల విషయంలో కొందరు దళారులు మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ, తహశీల్దారు, మాచర్ల వారి కార్యాలయము నుంచి వచ్చామని పట్టణ మరియు గ్రామ ప్రజల వద్ద నుంచి నగదు వసులు

చేయుచున్నారన్న ఆరోపణలు వున్నవి. సదరు విషయమై ప్రజలందరూ తహశీల్దారు, మాచర్ల వారిని లేదా సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి వారిని కలిసి రేషన్ కార్డు, ఇంటి నివేశిన స్థలం మరియు రెవెన్యూ డిపార్టుమెంటుకు సంబందించిన సమస్యలను పరిష్కరించకొనవచ్చును. ఈ విషయమై బయట వ్యక్తులు ఎటువంటి రుసుము చెల్లించి మోస పోవద్దు. ఇందు విషయమై ఏదైనా సమస్య ఉన్నచో తహశీల్దారు, మాచర్ల వారికి ఫిర్యాదు చేయవలసినదిగా తహసిల్దార్ కోరటమైనది.




sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram